సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

గురువారం 31-8-2017

నాలుగు ఎకరాల్లో సాగు చేశా..

రాజాపూర్: నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశా. కాలం లేక వానలు సకాలంలో కురవక పత్తి చేను పెరగలేదు. ఉన్న పత్తి పంటకు ఎర్రతెగులు సోకింది. ఇప్పుడేమో వానలు పడుతున్నయ్. ఎర్రతెగులు సోకిందని చెబితే దుకాణంలో ఇచ్చిన మందు తెచ్చి కొట్టినా తెగులు మాత్రం పోలే. ఏం చేయాలో ఏమో?

– శ్రీశైలంగౌడ్, రైతు రాయపల్లి

జిల్లాకేంద్రంలో నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య



విఘ్నేశా.. వీడ్కోలు

- గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు
- నాగర్‌కర్నూల్, అచ్చంపేటలో ఘనంగా నిమజ్జనం
- నృత్యాలు, కేరింతల మధ్య ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర


16 లో

– కందనూలు/అచ్చంపేట



9 లో

పత్తి పంట సాగు (హెక్టార్లలో)





మరికల్‌లోని పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు

- రైతుల్లో దుఃఖం తెప్పిస్తున్న దూది పూలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో రికార్డు స్థాయిలో పత్తి సాగు
- గత ఏడాది అనుభవాలతో పెద్దమొత్తంలో సాగు చేసిన ఉమ్మడి జిల్లా రైతులు
- ముసురు వర్షాలతో తెగుళ్ల బారిన పడుతున్న పంట
- మొదటి పంటపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- పెట్టుబడి కూడా రాదంటూ రైతుల ఆవేదన

విపత్తి

ఎర్రబారిన తెల్లబంగారం

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: కోటి ఆశలతో సాగు చేసిన పత్తి పంట రైతులను కన్నీరు పెట్టిస్తోంది. తీవ్ర వర్షభావ పరిస్థితులున్న పాలమూరు ప్రాంతంలో అత్యధిక శాతం మెట్ట పంటలే సాగవుతాయి. ఈ ఏడాది సైతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులు 2.50లక్షల హెక్టార్లలో పత్తి సాగుచేశారు. అయితే నెల రోజుల పాటు వరుణుడు ముఖం చాటేయడం, ఒకేసారి నాలుగు రోజులుగా ముసురు వర్షాలు కురుస్తుండటంతో పంటపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చాలా వరకు పత్తి చేన్లలో గూడ, పూత రాలిపోవడమే కాకుండా మొక్కల ఆకులు ఎర్రబారి రాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో మొదటి పంటలోనే ఒక్కో ఎకరాకు 2 నుంచి 3 క్వింటాళ్ల మేర దిగుబడి తగ్గిపోయే అవకాశముండడంతో తెల్లబంగారంగా పేరొందిన పత్తి సాగు రైతులకు పుట్టెడు దుఖాన్ని మిగిల్చే అవకాశం కనిపిస్తోంది.

అనువు కాని వర్షాలు..

ఈ ఏడాది సీజన్ ప్రారంభం నుంచి అనువైన వర్షాలు కురిసిన దాఖలాలు లేవు. జూన్ నెలలో మాత్రమే పరిస్థితి ఆశాజనకంగా కనిపించింది. ఆ తర్వాత జూలై, ఆగస్టు మూడో వారం వరకు వరుణుడు ముఖం చాటేశాడు. తద్వారా ఈ సీజన్‌లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. ఇప్పటి వరకు 454 మి.మీటర్ల సాధారణ వర్షం కురవాల్సి ఉండగా కేవలం 351 మి.మీ. మాత్రమే నమోదైంది. అంటే 23శాతం లోటు నమోదైంది. ఇది పంటల సాగుపై తీవ్ర

మిగతా 2వ పేజీలో ▶



మాటల యుద్ధం!

- ప్రాజెక్టులపై గొంతెత్తుతున్న ప్రతిపక్ష నాయకులు
- అధికార పార్టీపై కాంగ్రెస్, బీజేపీ నేతల ఎదురుదాడి
- కమీషన్లు దండుకుంటున్నారని విమర్శలు
- కందనూలులో వేడెక్కుతున్న రాజకీయం

సాక్షి, నాగర్‌కర్నూల్: జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అధికార పార్టీకి ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నేతలు అధికార పక్షంపై, ముఖ్యంగా జిల్లాకు చెందిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతోపాటు జిల్లాలోని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం విషయంలో అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని, జిల్లా రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా వ్యవహరిస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావుతో బహిరంగచర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అసెంబ్లీ చాంబర్‌లో తనతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో తన నియోజకవర్గానికి జరుగుతున్న అన్యాయాలపై చర్చిద్దాం రండి అంటూ బహిరంగ ఆహ్వానం పలికారు. అయితే ఈవిషయంలో అధికార టీఆర్ఎస్ పార్టీ ఏమాత్రం స్పందించలేదు. మంత్రి

మిగతా 2వ పేజీలో ▶

లక్ష్యసాధనకు కృషి, పట్టుదల అవసరం



విద్యార్థులకు సూచనలిస్తున్న మురళీధర్‌గుప్తా

కోడేరు: కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలంగాణ నవ నిర్మాణ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మురళీధర్‌గుప్తా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థుల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏదైనా సాధించాలంటే విద్యార్థులు అంకితభావంతో చదవాలని సూచించారు. కృషి, పట్టుదలతో విద్యనభ్యసించినప్పుడే తమ గమ్యాన్ని చేరుకుంటారని అన్నారు. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యం చేరేలా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో రాజారాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాటల యుద్ధం

▶ మొదటి పేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే వంశీచంద్ సవాల్‌ను స్వీకరించ లేదు. గతంలో ఇదే విధంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి వంశీచంద్‌రెడ్డి సవాల్ విసరగా ఆయన హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో చర్చలో పాల్గొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై వీరిద్దరూ మాటామాటా పెంచుకున్నారు. ఆ తర్వాత మంత్రి జూపల్లిని వంశీచంద్‌రెడ్డి టార్గెట్ చేశారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు గువ్వల బాల్‌రాజు, మర్రి జనార్దన్‌రెడ్డిలు ప్రాజెక్టుల విషయంలో మౌనం వహిస్తున్నారు. కాంగ్రెస్ శాసనసభ్యుడి విమర్శలకు వీరెవరూ సమాధానాలు చెప్పకపోవడంతో అధికార పక్షం తీరుపై సొంత పార్టీలోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. మరోవైపు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి–వంశీచంద్‌రెడ్డి మధ్య కూడా ప్రాజెక్టులపై మాటల యుద్ధం జరుగుతోంది. కేఎల్ఐ, పాలమూరు–రంగారెడ్డిపై ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని కసిరెడ్డి సైతం సవాల్ విసిరారు.

ప్రాజెక్టులపై నాగం నగారా..

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో జిల్లా ప్రయోజనాలను నల్లగొండ నేతలకు తాకట్టు పెడుతున్నారంటూ నాగం జనార్దన్‌రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మంజూరులో తాను ఎనలేని కృషిచేశానని, ఈ పథకం కాలువల సైజును తగ్గించి మంత్రి జూపల్లి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన తరుచూ విమర్శిస్తున్నారు. తాజాగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి డిండి ప్రాజెక్టుకు సాగునీటిని తరలించే విషయంలో ఆయన అధికార పార్టీ నేతలను ఇరుకున పెడుతున్నారు. దీనికి తోడు జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టుల నిర్వాసితులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన రైతు సమావేశాల్లో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.12లక్షల వరకు పరిహారం ప్రకటించిందని, జిల్లాలో వివిధ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతాంగానికి అదేవిధంగా పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా రైతుల నుంచి సేకరించిన భూములకు ప్రభుత్వం రూ.మూడున్నర, నాలుగు లక్షల్లోపే పరిహారం ఇచ్చిందని, వారందరికీ ప్రస్తుత పరిహారం అందేలా చూడాలని నాగం డిమాండ్ చేస్తున్నారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో అధికార పార్టీ నేతలు అవినీతికి పాల్పడుతున్నారని, కాంట్రాక్టర్‌తో కమీషన్లు దండుకుంటున్నారని ఆయన బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల విమర్శలతో అధికార పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తుండడంతో ఈ రెండు పార్టీలు వ్యూహాత్మకంగానే అధికార పార్టీపై దాడి చేస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దీంతో జిల్లా రాజకీయాల్లో వేడి మొదలైంది. దీనికితోడు నాగం జనార్దన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచే రంగంలో ఉంటారన్న ప్రచారం.. ఆయన దూకుడును బట్టి అర్థం చేసుకోవచ్చని పరిశీలకులు చెబుతున్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి



మంజుల మృతదేహం

నాగర్‌కర్నూల్ క్రైం: తాడూరు మండలపరిధిలోని యాదిరెడ్డిపల్లికి చెందిన బుద్దారం మంజుల(25) బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. తెలకపల్లి మండలం తాళ్లపల్లికి చెందిన మంజులకు తాడూరు మండలం యాదిరెడ్డిపల్లికి చెందిన వెంకటయ్యతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు చందన, రక్షిత ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలే కావడంతో భర్త తాగివచ్చి భార్యను వేధించేవాడు. ఈ క్రమంలో బుధవారం భర్త వెంకటయ్య భార్య మంజులతో గొడవ పడి గాయపరిచాడు. తీవ్ర గాయాలపాలైన ఆమెను స్థానిక నాగర్‌కర్నూల్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. మంజుల తరఫు కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కనీసం మృతదేహాన్ని కూడా చూడనివ్వకుండా మార్చురీకి తరలించడంతో తమ కూతురి మృతికి భర్తే కారణమని తల్లి, తమ్ముడు ఆరోపించారు. భర్త వెంకటయ్యను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వి‘పత్తి’

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభావం నెలకొంది. అయితే వారం రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షాలు పత్తి పంటపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.

తెగుళ్లతో సతమతం..

గత ఏడాది అనుభవాల రీత్యా ఈసారి చాలా మంది రైతులు పత్తి సాగు వైపే మొగ్గు చూపారు. కంది, ఇతర పంటలు సాగుచేసిన వారికి గిట్టుబాటు లభించకపోవడం, మరోవైపు పత్తికి మంచి మద్దతు ధర లభించడంతో రికార్డు స్థాయిలో సాగు చేశారు. ఉమ్మడి పాలమూరు ప్రాంతంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణ సాగు 53,706 హెక్టార్లు కాగా అత్యధికంగా 91,460 హెక్టార్లలో సాగు చేశారు. అదే విధంగా నాగర్‌కర్నూల్‌లో 1,13,559 హెక్టార్లలో, వనపర్తిలో 11,458 హెక్టార్లు, జోగులాంబ గద్వాల జిల్లాలో 36,792 హెక్టార్లలో సాగైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా పత్తి సాగు కేవలం 2.18లక్షల హెక్టార్లలో సాగవ్వాల్సి ఉండగా.. 2.50 లక్షల హెక్టార్లలో సాగైంది. అయితే వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి తెగుళ్ల బారిన పడుతోంది. ముఖ్యంగా రసం పీల్చే పురుగులు, ఎండు తెగులు వంటి వాటితో పంట దెబ్బతింటోంది. దీని వల్ల చెట్టుకు ఉండే గూడ, పూత రాలిపోతుంది. మొక్కలు ఆకస్మికంగా వాడుపట్టి ఎండిపోతున్నాయి. ఇది దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుంది.

ఒకేసారి వర్షం వస్తే ఇబ్బంది

నెలన్నర రోజులుగా కురవని వర్షం ఒక్కసారిగా మొదలు కావడంతో పత్తి, ఆముదం పంటలపై తీవ్ర ప్రభావం చూపనుంది. రోజువారీ వర్షం కారణంగా పంట నీరు చిచ్చుపట్టి ఎండిపోతాయి. వెంటనే పంట చేన్ల నుంచి నీరు బయటకు వెళ్లేలా చేసి లీటర్ నీటికి 10గ్రాముల పొటాషియం నైట్రేట్ వారంలో రెండు సార్లు పిచికారి చేయాలి. కొన్ని ప్రాంతాల్లో ఎండుతెగులు(ప్యూజేరియం బూజు) సోకుతుండడంతో మొక్క వేరుభాగం గోధుమరంగులోకి మారుతోంది. దీన్ని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను 10 లీటర్ల నీటికి 30గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి. అలాగే, రసం పీల్చే పురుగుల నివారణ కోసం మోనోక్రోటోఫాస్ పిచికారి చేయాలి.

– రాజేందర్‌రెడ్డి,
శాస్త్రవేత్త, కేవీకే మదనాపురం

దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

నాగర్‌కర్నూల్ క్రైం: బిజినేపల్లి మండలంలోని పాలెం డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సైద్ధాంతిక శిక్షణ తరగతులను ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు పగడాల నాగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యకే పరిమితం కాకుండా దేశ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని, యువత మత్తు పదార్థాలతో జీవితాన్ని నాశనం చేసుకోకుండా దేశ బాగోగులకు కృషిచేయాలన్నారు. ఏబీవీపీ కేవలం విద్యార్థులను ఉద్యమాల బాటే కాకుండా సైద్ధాంతిక సేవా కార్యక్రమాలు, దేశం కోసం పాటుపడుతున్న ఏకైక విద్యా సంఘమని అన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సైదులు, భాగ్ కన్వీనర్ రాము, ప్రకాష్, శివకుమార్, నిరంజన్, బీజేపీ నాయకులు వెంగళ్‌రావు పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు తపస్ మద్దతు


తాడూరు: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు తపస్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాడూరు ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1న తమ సభ్యులు సామూహిక సెలవులు పెట్టి జిల్లాకేంద్రంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన దీక్షలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌సాగర్ ప్రదీప్, కార్తీక్, ఏవీరావు, శ్రీనివాస్‌గౌడ్, భద్రన్న పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

నాగర్‌కర్నూల్ క్రైం: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త గంటా అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు సెప్టెంబర్ 1న చేపట్టనున్న సామూహిక సెలవు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ప్రవేశపెడుతున్న ప్రభుత్వం రాష్ట్ర విశ్వ విద్యాలయాల ఉద్యోగులకు అన్యాయం చేస్తుందన్నారు.కార్యక్రమంలో డా.రామాంజనేయులు, గీత, మహేశ్వ రమ్మ, రమేష్, రమ్య, శేషు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బల్మూర్: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఏకాగ్రతతో చదివి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1992 బ్యాచ్‌కు పూర్వ విద్యార్థులు రూ.లక్ష విలువ గల 40 బెంచీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని చదివితే ప్రయోజనం ఉంటుందన్నారు. తాము చదివిన పాఠశాలకు ప్రతి ఒక్కరూ ఏదో విధంగా సహకారం అందిస్తే ఎంతో ఆత్మ సంతప్తి చెందుతారని చెప్పారు. రెండు రోజుల్లో పాఠశాలలో మూత్రశాలల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని, అందుకు కావాల్సిన నిధులు తన కోటా ద్వారా మంజూరు చేయిస్తానని డీఈఓకు సూచించారు. అంతకుముందు లంబాడీ, గొందు, కోయ్య దొరల నృత్యం, బతుకమ్మ పాటలపై విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఈఓ జనార్దన్‌రావు, ఎంపీడీఓ రాజేందర్‌సింగ్, జెడ్పీటీసీ ధర్మనాయక్, ఎంఈఓ రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రమోహన్, జీహెచ్ఎం విష్ణుమూర్తి, సర్పంచ్‌లు సలెమ్మ, నర్సింగ్‌రావు, మల్లేష్, నాయకులు ఇనాయత్‌ఆలీ, రుక్మారెడ్డి, చుక్కారెడ్డి, సుదర్శన్‌రావు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఇల్లు.. ఇల్లాలు అగ్నికి ఆహుతి

పచ్చని సంసారంలో చిచ్చురాజేసిన సెల్‌ఫోన్

- అనుమానం పెనుభూతమై భార్యను వేధించిన భర్త
- మనస్తాపంతో నిప్పంటించుకుని ఆత్మహత్య
- దిక్కులేని వారైన నలుగురు పిల్లలు


తల్లికి ఏమైందో తెలియక దీనంగా చూస్తున్న చిన్నారులు


సంఘటనా స్థలంలో పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎస్‌ఐ తిరుపాజీ (ఇన్‌సెట్‌లో) రామేశ్వరమ్మ


దిగాలుగా కూర్చున్న భర్త ఈదన్న

వీపనగండ్ల (వనపర్తి): సెల్‌ఫోన్ పచ్చని సంసారంలో చిచ్చురాజేసింది. 11 ఏళ్ల వారి వైవాహిక జీవితంలో ఎన్నోసార్లు తిట్టుకున్నా.. కొట్టుకున్నా.. వెంటనే కలిసిమెలిసి ఉండేవారు. వైవాహిక జీవితానికి గుర్తుగా ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఆర్థికంగా చతికిలబడినా.. కూలి నాలి చేస్తూ పిల్లలను పోషించుకుంటూ పూరిగుడిసెలోనే జీవనం సాగిస్తున్నారు. కానీ భర్త లేని సమయంలో భార్య ఒకటి రెండు సార్లు సెల్‌ఫోన్‌లో మాట్లాడటంతుండడం గమనించడంతో అదే వారి కుటుంబం పాలిటశాపంగా మారింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో భార్య ఆత్మహత్యకు దారితీసిన సంఘటన వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారంలో బుధవారం చోటుచేసుకుంది.

వివాహేతర సంబంధం నెపంతో..

బొల్లారం గ్రామానికి చెందిన వంక ఈదన్నతో ఇదే గ్రామానికి చెందిన రామేశ్వరమ్మకు 11 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి నలుగురు సంతానం. ఎకరాన్నర పొలం ఉండగా.. వ్యవసాయం చేసుకుంటూ కూలీ పనులకు వెళ్తుంటారు. గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాల పండగ ఉండడంతో సల్లంగా చూడాలని రామేశ్వరమ్మ అమ్మవారికి బోనం సమర్పించింది. బుధవారం కర్రీ పండగ జరుపుకొనేందుకు వంటలు చేసుకున్నారు. అంతా ఆనందంగా గడపాల్సిన ఆ కుటుంబంలో సెల్‌ఫోన్ కలకలం రేపింది. బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి నుంచి రామేశ్వరమ్మకు ఫోన్ రావడంతో ఆమె ఫోన్‌లో మాట్లాడుతుంది. అదే సమయంలో భర్త ఈదన్న ఇంటికి చేరుకున్నాడు. ఆమె ఫోన్‌లో మాట్లాడుతుండడంతో ఫోన్ లాక్కుని అవతలి వ్యక్తి మాటలు విన్నాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదానికి దారితీసింది. ఈదన్న భార్యను వివాహేతర సంబంధం నెపంతో అనుమానించాడు. గతంలో కూడా ఇలాగే ఒకటి రెండు సార్లు ఫోన్‌లో మాట్లాడుతుండడం గమనించిన ఈదన్న భార్య రామేశ్వరమ్మపై అనుమానం వ్యక్తం చేస్తూ వేధింపులకు గురిచేసేవాడు. బుధవారం కూడా ఇలాగే జరగడంతో రామేశ్వరమ్మ మనస్తాపానికి గురైంది.

గుడిసెపైనా కిరోసిన్ పోసి..

భర్త ఈదన్న సమీపంలోని సోదరుడి ఇంటి వెళ్లగా తన నలుగురి పిల్లలకు రూ.20 ఇచ్చి సంతలోకి వెళ్లి ఏదైనా కొనుక్కొని తిని రావాలని చెప్పింది. పిల్లలు బయటకు వెళ్లడం గమనించిన రామేశ్వరమ్మ వారు నివసించే గుడిసెపైన కిరోసిన్‌ను చల్లి తన ఒంటిపైన కిరోసిన్‌ను పోసుకొని గుడిసెకు గడియ పెట్టుకొని నిప్పంటించుకుంది. గుడిసె తగులబడుతుందన్న విషయం తెలుసుకున్న భర్త మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాడు. అటు నుంచి వస్తున్న పిల్లలను అమ్మ ఏదని అడుగగా ఇంట్లోనే ఉందని పిల్లలు చెప్పడంతో వేదనకు గురయ్యాడు. ఇరుగు పొరుగు అంతా కలిసి మంటలను ఆర్పినా ఫలితం లేకుండా పోయింది. వారు నివసించే గుడిసెతోపాటు రామేశ్వరమ్మ కూడా అగ్నికి ఆహుతైంది. మొత్తం శరీరం కాలిపోయి బూడిదే మిగిలింది.

అనాథలైన చిన్నారులు..

రామేశ్వరమ్మ చనిపోవడంతో ఆమె పిల్లలు అరుణ, సువర్ణ, నందిని, గణేష్‌లు తల్లిలేని వారయ్యారు. అంతా రెండు సంవత్సరాల నుంచి పది సంవత్సరాల లోపువారే. తల్లి ఏదైనా కొనుక్కొని తినిరండి అంటే ప్రేమతో చెప్పింది అనుకున్నారు కానీ వారు అక్కడ వెళ్లడమే తల్లి కనిపించని లోకాలకు వెళ్లిపోవడానికి కారణమైందన్న విషయం అర్థం చేసుకునే తెలివి ఇంకా ఆ పిల్లలకు రాలేదు.

కేసు నమోదు..

రామేశ్వరమ్మ తల్లి ఫిర్యాదు మేరకు వీపనగండ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లుడు అనుమానించడం, వేధించడంతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని దీనికి కారణమైన అల్లుడిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ ఎస్‌ఐ తిరుపాజీ, హెడ్‌కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని వైద్యుల సహాయంతో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం


మల్దకల్ : మహేష్ మృతదేహం


మృతిచెందిన అశోక్

మల్దకల్ (గద్వాల): ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం రాత్రి మండలంలోని బూడిదపాడు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ సూర్యప్రకాష్ కథనం ప్రకారం.. మంగళవారం రాత్రి గద్వాలకు చెందిన మహేష్(30), శంకర్, పరమేష్ ద్విచక్రవాహనంపై మల్దకల్ నుంచి గద్వాలకు వెళ్తుండగా, గద్వాల నుంచి అమరవాయికి చెందిన చిన్నపాటి సవారన్న ద్విచక్రవాహనంపై వస్తున్నారు. మార్గమధ్యలో బూడిదపాడు దగ్గర రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహేష్ తీవ్రంగా గాయపడగా.. శంకర్, పరమేష్, సవారన్నలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని 108లో గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. మహేష్ పరిస్థితి విషమించడంతో కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. అలాగే శంకర్ కాలు విరిగి తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలించారు. పరమేష్, సవారన్న గద్వాల ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సవారన్న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు. మహేష్‌కు భార్య సువర్ణ, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబం వీధిన పడిందని, ప్రభుత్వం కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరారు.

కారు, ద్విచక్రవాహనం ఢీకొని..

మాగనూర్ (మక్తల్): మండలంలోని కొత్తపల్లికి చెందిన మంగలి అశోక్(35) బుధవారం కృష్ణా వంతెన సమీపంలో కారు ఢీకొని మృతిచెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఇంటి పనుల కోసం ఉదయం తన ద్విచక్రవాహనంపై రైచూర్ పట్టణానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్న సమయంలో వంతెన దగ్గర ఎదురుగా వస్తున్న మారుతీ స్విఫ్ట్ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశోక్ తలకు తీవ్ర గాయాలవగా.. గమనించిన స్థానికులు కృష్ణ పోలీసులు, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం రైచూర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. అశోక్‌కు భార్య నాగేశ్వరితో పాటూ ముగ్గురు కూతర్లు ఉన్నారు. ఈమె ప్రస్తుతం 8 నెలల గర్భిణి. భర్త మరణవార్త విని ఆమె కన్నీరుమున్నీరయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణా ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

కన్నతల్లి పేగు విలవిల


ఆస్పత్రిలో దీర్ఘాలోచనలో శాంతమ్మ

వనపర్తి టౌన్: తొమ్మిది నెలలు కంటికి రెప్పలా తల్లి తన కడుపులో భద్రంగా దాచుకున్న శిశువు ఈ లోకంలోకి వచ్చింది. శిశువు పుట్టినా కొద్ది సేపటి వరకు ఏడ్వకపోవడంతో వైద్యులు సీరియస్‌గా ఉందని చెప్పడంలో భయాందోళనకు లోనైనా కుటుంబ సభ్యులు తల్లిని ఆస్పత్రిలో వదిలి.. కర్నూలులోని మరో ఆస్పత్రికి తీసుకెళ్లారు. వనపర్తిలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీశారు. ఆత్మకూర్ మండలం తిప్పడంపల్లికి చెందిన శాంతమ్మ కాన్పు కోసం వనపర్తిలోని జిల్లాస్పత్రికి వచ్చింది. బుధవారం తెల్లవారుజామున పండంటి ఆడ శిశుకు జన్మనిచ్చింది. శిశువు పుట్టగానే కొద్ది సేపటి వరకు ఏడ్వకపోవడంతో వైద్యులు సీరియస్‌గా ఉందని చెప్పడంలో భయాందోళనకు లోనైనా కుటుంబ సభ్యులు వెంటనే స్థానికంగా ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడి తమ వల్ల కాదని చేతులెత్తేయడంతో కర్నూలు జిల్లా ఆస్పత్రికి వెళ్లారు. మధ్యాహ్నం నుంచి అక్కడి వైద్యులు కుటుంబ సభ్యులకు ఎలాంటి విషయం చెప్పలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరో దిక్కు తల్లి సైతం వనపర్తి ఆస్పత్రిలో తన బిడ్డకు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో విలవిల్లాడిపోతుంది.

వైద్యుల నిర్లక్ష్యమే కారణమా..?

ఇదిలా ఉండగా రెండుసార్లు సీజేరియన్ అయిన శాంతమ్మకు మళ్లీ సీజేరియన్ చేసేందుకు వైద్యులు లేకపోవడంతో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది నార్మల్ ప్రసవం చేశారు. దీంతో శిశువుకు అనారోగ్య సమస్య వచ్చిందని ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు వాపోయారు. వైద్యులు కొంత జాగ్రత్త పడి ఉంటే ఇలా జరిగే కాదని వాదించారు. వైద్యులు మాత్రం నార్మల్ అయ్యేందుకు అవకాశం ఉండటం వల్లే చేశామని, చాలా రేర్‌గా సీజేరియన్ అయిన నార్మల్ అయ్యేందుకు అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

బస్సును ఢీకొట్టిన కారు

పెబ్బేరు (కొత్తకోట): మండల కేంద్రంలో రంగాపూర్ బైపాస్ 44వ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సును వెనకాల కారు ఢీకొట్టడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన వినోద్‌రెడ్డి కుటుంబ సభ్యులతో బెంగుళూరులో జరుగుతున్న ఓ వివాహానికి వెళ్తుండగా రంగాపూర్ బైపాస్ దగ్గర పెబ్బేరులోకి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వినోద్‌రెడ్డి భార్య ప్రతీంరెడ్డి, కుమారుడు విశ్రుత్‌లకు స్వల్ప గాయాలవడంతో 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఓడీ రమేష్ తెలిపారు.

దాడిచేసిన ముగ్గురిపై కేసు నమోదు

పాన్‌గల్ (వనపర్తి): దాడిచేసిన సంఘటనలో బుధవారం ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సునీల్‌కుమార్ తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. మండలంలోని తెల్లరాళ్ళపల్లితండాకు చెందిన మోహన్‌పై ఇదే తండాకు చెందిన వెంకటేష్, శంకర్, నాను అనే ముగ్గురు మంగళవారం రాత్రి దాడి చేసి గాయపర్చారన్నారు. మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ సంఘటనపై విచారించేందుకు సీఐ వెంకటేశ్వర్లు తండాను సందర్శించి సంఘటనకు గల కారణాలపై వివరాలు సేకరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

కబేళాలకు తరలిస్తున్న పశువుల పట్టివేత

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లాలోని పెద్దకొత్తపల్లి ప్రాంతం నుంచి గుట్టుచప్పుడు కాకుండా కబేళాలకు తరలిస్తున్న పశువులను బిజినేపల్లి ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ బుధవారం పట్టుకుని గోశాలకు తరలించారు. ప్రత్యేక డీసీఎంలో పెద్దకొత్తపల్లి మండలం మారేడ్‌మాన్‌దిన్నె గ్రామం నుంచి తరలిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు పశువులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

మార్కెట్ యార్డుల్లో నూతన విధానాలు



మాట్లాడుతున్న బండారి భాస్కర్

గద్వాల న్యూటౌన్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని జెడ్పీ చైర్మన్ భాస్కర్ అన్నారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులో 'వ్యవసాయం– రైతు సంక్షేమం' అంశంపై వ్యవసాయ శాఖ బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే నీటిపారుదల రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రైతులకు మెరుగైన, నాణ్యమైన విత్తనాలను అందించడంతోపాటు, మట్టి నమూనాలను సేకరించి పొలాలకు కావాల్సిన పోషకాలు, లవణాలు ఏ మేరకు అవసరమో సూచిస్తూ కార్డులు అందిస్తుందన్నారు. సేంద్రియ వ్యవసాయంపై కూడా దృష్టిని సారిస్తూ తగిన ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. రైతుల ఆదాయాన్ని పెంచేలా విత్తనాలు నాటినప్పటి నుంచి ఉత్పత్తులను విక్రయించేంత వరకు పలు మార్పులు చేస్తుందన్నారు. గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఆహార పదార్థాల ప్రాసెసింగ్‌కు ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని కిసాన్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ యార్డుల్లో దళారుల పాత్రను పూర్తిగా తగ్గించి, ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మార్కెట్ ప్లాట్ ఫాం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. అనంతరం 2022 నాటికి వ్యవసాయ ఉత్పాదన రెట్టింపు చేసేందుకు సంకల్ప సిద్ధితో ఉంటామని రైతులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవిందునాయక్, ఉద్యాన శాఖ అధికారి సోమిరెడ్డి, పశసంవర్ధకశాఖ అధికారి సూర్యప్రకాశ్, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, మత్స్యశాఖ అధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఎదిర విద్యార్థి ప్రతిభ



మహబూబ్‌నగర్ రూరల్: ఏపీలోని నెల్లూరు జిల్లాలో ఈ నెల 9, 10, 11వ తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఎదిర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి ఇంగ్లిష్ మీడియం చదువుతున్న విద్యార్థి శివ శంకర్ ప్రతిభచాటాడు. తెలంగాణ రాష్ట్ర జట్టులో శివశంకర్ స్థానం దక్కించుకొని జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాడు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థి శివశంకర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్‌రెడ్డితో పాటు పీఈటీ మేరీపుష్ప, ఉపాధ్యాయులు రమణరెడ్డి, హేమంత్, జయతులసి, చెన్నకేశవరెడ్డి, చెన్నప్ప, భువనగిరి, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

కొత్త ఉల్లిదీ అదే జోరు

- గరిష్టంగా రూ.1,700.. కనిష్టంగా రూ.1,200 ధర
- దేవరకద్ర మార్కెట్‌లో 45 కిలోల బస్తా రూ.900 వరకు
- పాత ఉల్లికి రూ.2 వేల దాకా ధరలు


మార్కెట్ యార్డు షెడ్డులో అమ్మకానికి పోసిన ఉల్లి


దేవరకద్ర మార్కెట్‌లో కొత్త ఉల్లికి వేలం వేస్తున్న వ్యాపారులు

దేవరకద్ర: సుమారు మూడు వారాల కిందట పాత ఉల్లి ధరలు రికార్డు స్థాయికి చేరుకోగా.. తాజాగా మార్కెట్‌కు వచ్చిన కొత్త ఉల్లి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. గతేడాది ఇదే సీజన్‌లో క్వింటా ఉల్లి రూ.200లకు పడిపోయిన ధరలు.. ఇప్పుడు ఊపందుకున్నాయి. దేవరకద్ర మార్కెట్‌లో దాదాపు 20 నెలల కిందట నమోదు అయిన గరిష్ట స్థాయికి ఉల్లి ధరలు చేరుకున్నాయి. ఇటు పాత ఉల్లికి.. అటు కొత్త ఉల్లికి ధరల మోత మోగుతుంది.

ఆశాజనకంగా ధరలు..

కొత్త ఉల్లి ధరలు ఎన్నడూ లేని విధంగా పెగిగాయి. గరిష్టంగా రూ.1,700ల వరకు ధరల వేలం సాగింది. కనిష్టంగా రూ.1,200 వరకు ధరలు వచ్చాయి. గత వారం గరిష్టంగా రూ.1,300లు, కనిష్టంగా రూ.1.200 ఉండగా.. ఈ వారం గరిష్ట ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇక పాత ఉల్లికి కూడా ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గరిష్టంగా రూ.2 వేల వరకు పాత ఉల్లికి ధరలు పలికాయి. ఇటు వ్యాపారులు.. అటు రైతులతో మార్కెట్ సందడిగా మారింది. వివిధ మార్కెట్‌ల నుంచి వచ్చిన వ్యాపారులు కూడా వేలంలో పాల్గొన్నారు. 45 కిలోల బస్తా రూ.600 నుంచి రూ.900 వరకు విక్రయించారు. 45 కిలోల బస్తా పాత ఉల్లి రూ.వెయ్యి నుంచి రూ.1,100ల వరకు విక్రయాలు సాగాయి.

కళకళలాడిన మార్కెట్..

గత కొన్ని రోజులుగా లావాదేవీలు లేకుండా వెలవెలబోయిన మార్కెట్ బుధవారం వచ్చిన ఉల్లితో కళకళలాడిపోయింది. ధరల పెరుగుదలతో రైతుల ఆనందంలో మునిగిపోయారు. వివిధ గ్రామాల నుంచి రైతులు పొలం నుంచి నేరుగా ఉల్లిని అమ్మకానికి తీసుకురావడంలో మార్కెట్ ఆవరణ అంతా కుప్పలు కుప్పలుగా నిండిపోయింది. కొందరు రైతులు మార్కెట్ యార్డు షెడ్లలోనే ఆరబెట్టుకుంటూ కనిపించారు. దాదాపు వంద టన్నులకు పైగా ఉల్లి మార్కెట్ వచ్చిన ధరలు మాత్రం మరింత పెరిగాయి.

దిగుమతి తగ్గడం వల్లే..

కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే ఉల్లి దిగుమతి తగ్గడం వల్ల ఇక్కడ ధరలు పెరిగాయని వ్యాపారులు తెలిపారు. రాయిచూర్, కర్నూలు, హైదరాబాద్ మార్కెట్లకు అమ్మకానికి వచ్చే ఉల్లి కేవలం 20 శాతం వరకు వస్తుందని ఇంకా 80 శాతం ఉల్లి కొరత ఏర్పడిందని వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి. దిగుమతులు తగ్గడం వల్ల ధరల పెరుగుదల ఉంది.

'దేశభక్తితో కూడిన విద్యావిధానం అమలు చేయాలి'

మహబూబ్‌నగర్ రూరల్: విద్యార్థులు సరైన విద్యా విధానం లేక తప్పుదారి పట్టి డ్రగ్స్, తీవ్రవాదం తదితర వాటికి ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎన్ఎస్‌సీఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు కర్నె శ్రీశైలం అన్నారు. ఎన్ఎస్‌సీఆర్‌పీఎస్ 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ విద్యార్థులు, యువత పక్కదారి పట్టకుండా ఉండాలంటే ప్రభుత్వాలు దేశ భక్తితో కూడిన విద్యా విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉభయ రాష్ట్రాలలో పాలకులు రాజ్యాంగ దుర్వినియోగానికి పాల్పడుతూ ఎస్సీ రిజర్వేషన్‌లను మతం మారిన వారికి కట్టబెడుతూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దీని కారణంగా నిజమైన దళితులకు అన్యాయం జరుగుతుందని, దీనిని అడ్డుకునేందుకు దళితులను చైతన్య పరుస్తూ ఎన్ఎస్‌సీఆర్‌పీఎస్ ఉభయ రాష్ట్రాల్లో గ్రామగ్రామాన విస్తరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, నాయకులు రాములు, దేవేంద్రప్ప, రమేష్, శ్రీనివాసులు, మోనయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

1న జాబ్‌మేళా

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. శివశక్తి గ్రూప్ ఫర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ ట్రైనీ ఉద్యోగాల కోసం కలెక్టరేట్‌లోని ఈజీఎంఎం కౌన్సెలింగ్ సెంటర్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాల కోసం సెల్‌నం. 9618766866లో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జీవన విధానంలో మార్పు రావాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వక్తలు


సదస్సుకు హాజరైన ప్రముఖులు

'వృద్ధాప్యంలో ఆరోగ్యం రక్షించుకోవడం ఎలా'
సదస్సులో ఎస్వీఎస్ మెడికల్ డైరెక్టర్ కేజే రెడ్డి

పాలమూరు: ప్రపంచ వ్యాప్తంగా వయోజన వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, వృద్ధాప్యంలో వచ్చే శారీరక, మానసిక మార్పులు, వాటివల్ల వచ్చే వ్యాధులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ప్రధానంగా దీనిని అదుపులో పెట్టుకోవడం కోసం క్రమం తప్పకుండా తాజా ఆకుకూరలు తీసుకోవడం, యోగ, నిత్యం వ్యాయామం చేయడం జీవన విధానం మార్పు చేసుకుంటే తప్ప వృద్ధిని సాధించలేమని ఎస్వీఎస్ మెడికల్ డైరెక్టర్ కేజే రెడ్డి అన్నారు. ఎస్వీఎస్ మెడికల్ కళాశాల– తెలంగాణ ఫిజియాలజీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీఎస్ ఆడిటోరియంలో 'వృద్ధాప్యంలో ఆరోగ్యం రక్షించుకోవడం ఎలా' అంశంపై ప్రథమ జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు పలువురు ప్రముఖులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వయసు మీద పడితే మార్పులు ఎందుకు వస్తాయని,వాటిని ఎలా అధిగమించాలనే విషయంపై సమూలంగా చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నేడు ప్రపంచంలో చాలామంది శాస్త్రవేత్తలు వృద్ధ్యాపంపై పరిశోధనలు చేస్తున్నారని, కొన్ని ఫలితాలు ఆశాజనకంగా ఉన్నా ఇంకా ఎక్కువ ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ తర్వాత తెలంగాణ ఫిజియాలజీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ అక్బర్, సభ్యులు నర్సింగరావు, డాక్టర్ రామేశ్వరిరెడ్డి, డాక్టర్ బీఏ రామారావు, డాక్టర్ జోషిలు వృద్ధాప్యంలో ఆరోగ్యం రక్షించుకోవడం అనే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ ఫిజియాలజిస్టు డాక్టర్ జయవిక్రంరెడ్డి, డాక్టర్ కేశవరావు, డాక్టర్ మోహన్‌రావు సమయపాలన గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన వైద్యులను, వక్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ కార్యదర్శి కృష్ణారెడ్డి, రాంరెడ్డి, కృష్ణవేణి మిశ్ర, అనిత, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రవీంద్ర, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



హలో సాక్షి..

నాగర్‌కర్నూల్ : 9493080108,	నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
రూరల్ : 9553955696	కందనూలు : 9705377191
టౌన్ : 9505219990	తాడూరు : 9440069118
విద్యావిభాగం : 9059215121, 9704575988,	తెలకపల్లి : 9705347087
	తిమ్మాజీపేట : 8500180506

గంగమ్మ ఒడికి..గణనాథుడు

కనుల పండువగా గణనాథుడి శోభాయాత్ర

కందనూలు: ఆరు రోజులపాటు పూజలందుకున్న గణపయ్యకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న పార్వతి తనయుడికి జిల్లా కేంద్రంలోని కళాశాలలు, పాఠశాలలతో పాటు కాలనీలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. ఓ బొజ్జగణపయ్య.. నీ బంటు మేమయ్యా మంటూ.. పాటలతో నృత్యాలు చేస్తూ గణనాథుడికి కనుల పండువగా బుధవారం సాయంత్రం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీపురం చౌరస్తాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. ఆరు రోజులపాటు పూజలు అందుకున్న ఆది దేవుడి కుమారుడికి జిల్లా పట్టణంలో రాత్రి9 గంటల తర్వాత గణనాథులు పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి బయలుదేరారు. సుమారు 110 గణపతులను ఊరేగింపుగా తీసుకెళ్లారు. యువతీ, యువకుల ఆటపాటలతో, కోలాటాల నడుమ కొత్త ఉత్సాహాలతో బతుకమ్మ పాటలతో ఆద్యంత ఉత్సాహంగా బయలుదేరారు.

విఘ్నాలు తొలగిపోవాలి: ఏఎస్పీ అనసూయ

పట్టణంలో వినాయక చవితి నిమజ్జనాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీపురం చౌరస్తాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎస్పీ అనసూయ పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ సుఖశాంతులతో వినాయకుడిని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఆనందోత్సాహాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు.



నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు



నాగర్‌కర్నూల్‌లో...

నాగసముద్రంలో పూజలు చేసిన అడిషనల్ ఎస్పీ

నాగర్‌కర్నూల్ క్రైం: వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నాగనూల్ నాగసముద్రంలో అడిషనల్ ఎస్పీ అనసూయ పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రవీణ్‌కుమార్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ వంగా మోహన్‌గౌడ్, కమీషనర్ జయంత్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు, టీఆర్ఎస్ రాష్ట్ర నేత జక్కా రఘునందన్‌రెడ్డి, ఎఎస్ఐ వెంకట్‌రెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని గణనాథులు బుధవారం రాత్రి ఐదో రోజు నిమజ్జనానికి తరలివెళ్లారు. వివిధ కూడళ్ల వద్ద ఉన్న వినాయకులను రచ్చబండ వద్దకు తీసుకొచ్చి వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో బోయగేరి వినాయకుడికి రూ. 17వేల 116 చెల్లించి గువ్వల సత్యనారాయణ దక్కించుకున్నారు. పట్టణ వీధుల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి బయలుదేరారు. గ్రామ సమీపంలో ఉన్న ఊర చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ కవిత, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, దాచేపల్లి వేణు, బాల్‌రాజు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.

తెలకపల్లి: ఆరు రోజులుగా గణనాథులు పూజలందుకున్నారు. ఆయా గ్రామాల్లో పూజారులు శ్రీకాంత్‌శర్మ, నాగభూషణయ్య, ఆయా గ్రామాల్లో పూజారులు మండపాల వద్ద వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. భాజాభజంత్రీలు, భక్తికీర్తనలు, కోలాట విన్యాసాలతో విఘ్నేశ్వరులను నిమజ్జనానికి తరలించారు.



కందనూలు: కళాకారుల నృత్యప్రదర్శన



తెలకపల్లిలో...



తిమ్మాజీపేటలో...

నిరుపయోగంగా చెత్త బండ్లు



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని 20 కాలనీలకు పొడి చెత్త, తడి చెత్త సేకరించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం చెత్త రిక్షాలను తీసుకొచ్చారు. వీటి కోసం సిబ్బందిని సైతం నియమించినా అవి కొద్దిరోజులకే మరమ్మతుకు గురికావడంతో మూలన పడ్డాయి. చెత్త సేకరణకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

న్యూస్ బాక్స్

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఆర్ఐ, తహసీల్దార్

తాడూరు: గతంలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వివరాలు పరిశీలించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు తహసీల్దార్ డి.చంద్రశేఖర్, ఆర్ఐ శ్రీనివాసులు బుధవారం మండలం లోని సిర్సవాడ గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మండలంలో 520 ఇళ్లను పరిశీలించాల్సిందిగా అధికా రులిచ్చిన ఆదేశాల మేరకు లబ్ధిదారులు ఇళ్లు ఏ దశలో ఉన్నాయన్న వివరాలు పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. వారితోపాటు ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు నాగయ్య ఉన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంపీపీ బండి శాంతమ్మ సమ్మె కొనసాగిస్తున్న వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నిరంజన్, ప్రభాకర్, యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం తాము ఆశించిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. తక్షణం హెచ్ఆర్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమ్మె



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న సాక్షరభారత్ కోఆర్డినేటర్లు

నాగర్‌కర్నూల్ క్రైం: ప్రభుత్వం తమకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సాక్షరభారత్ గ్రామ, మండల కో ఆర్డినేటర్ల సంఘం ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా తమకు వయోజన విద్య కేంద్రాలు అప్పజెప్పి అనేక రకాలైన పనులు చేయించుకుంటున్నారని, నెలనెలా వేతనం చెల్లించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నట్లు ఆరోపించారు. అనంతరం ఎంపీడీఓ పండరీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లు బాలస్వామి, కృష్ణారెడ్డి, భీముడు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

తాడూరు: మండలంలోని యాదిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రెండురోజులపాటు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారందరికీ బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వాస రాఘవేందర్ మాట్లాడుతూ నేటి బాలలు క్రీడలకు సమయాన్ని కేటాయించి పాల్గొంటే భవిష్యత్‌లో ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతారన్నారు. క్రీడా మైదానాలు ఆరోగ్యంగా పనిచేస్తాయని అన్నారు. ప్రతిఏటా ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడోత్సవాలు నిర్వహిస్తారని, ధ్యాన్ చంద్ హాకీ క్రీడకు చేసిన సేవను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రమ్మ, జీహెచ్ఎం పర్వత్ రెడ్డి, ఉపాధ్యాయులు సాయిబాబు, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వసతులు మెరుగుపర్చాలి



నాగర్‌కర్నూల్ విద్యా విభాగం: తెలంగాణ ప్రభుత్వంప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో విద్యార్థుల కు అనువుగా గురుకులా లను మెరుగుపర్చాలి. కనీసం స్నానపు గదులు, బాత్రూంలు ఆశించిన స్థాయిలో లేవు. దీంతోపాటు పక్కా భవనాలు సైతం ప్రభుత్వం త్వరగా నిర్మించాలి. కేర్ టేకర్లు, వైద్య ఆరోగ్య సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలి.

–మొల్గర మహేందర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

గురువారం ఆగస్టు | 31 | 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

గుంటూరు / మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

34.8°/24.0° / 31.4°/23.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐరన్ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

పాడి-పంట

జీవాలను ఎంచుకోండిలా..!

- పెంపకానికి జీవాలను ఎంపిక చేసుకోవడంలో మెళకువలు
- మన వాతావరణ పరిస్థితుల్లో ఉన్ని కంటే.. మాంసోత్పత్తికే ప్రాధాన్యం
- అధిక బరువు, బక్కచిక్కి ఉన్నవి వద్దే వద్దు
- తెలంగాణకు అనువైన గొర్రె జాతులపై పశువైద్యాధికారి మల్లేష్ సూచనలు, సలహాలు



పెబ్బేరు (కొత్తకోట): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ, కురమ సోదరులకు 20+1 జీవాల యూనిట్‌ను సబ్సిడీపై... జీవాల యూనిట్‌ను సభ్యత్వం పొంది ఎవరైతే ఎంపికయ్యారో వాళ్లకు పంపిణీ చేస్తుంది. ఈ పంపిణీ కార్యక్రమం జూన్ 20న ప్రారంభమయింది. అయితే మన దగ్గర ఉన్న వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఉండే జీవాల ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. ఇతర ప్రాంతాల్లో ఉండే వాతావరణ పరిస్థితులు, ఇక్కడివి బేరీజు వేసుకోవాలని పెబ్బేరు మండల పశువైద్యాధికారి డాక్టర్ మల్లేష్ పేర్కొన్నారు. జీవాల ఎంపిక తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఆయన మాటల్లోనే..

అధికారి సలహా



డాక్టర్ మలేష్, పశువైద్యాధికారి, పెబ్బేరు

ఆడగొర్రెలను ఎంచుకోవడంలో..

ఆడ గొర్రెలు యుక్త వయసులో ఉందో లేదో చూడాలి. ఎంచుకున్న గొర్రె దృష్టి, పొదుగు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. గొర్రె మంచిగా పుష్టిగా ఉండి బలంగా ఉండాలి. మరీ లావుగా గానీ, సన్నగా బక్కచిక్కి గానీ ఉండకూడదు. ఎంచుకోనే గొర్రె ఈతకు 2 పిల్లలు పెడుతుందో లేదో సంబంధిత కాపరిని అడిగి తెలుసుకోవాలి. ఎంచుకున్న జాతి రకం రంగు, బరువు, దేహధారుద్యం అలానే ఉండాలి. ముఖ్యంగా కన్నుల చుట్టూ ఉన్ని ఉండకూడదు. ఆడగొర్రెలు సరిగ్గా ఆడ లక్షణాలు కనబరచాలి. పొదుగులో గడ్డలు లేకుండా చూసుకోవాలి. ఎముకలు బయటకు కనిపించే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంచుకోకూడదు.



నెల్లూరు జాతి పొట్టేలు

పొట్టేలును ఎంచుకునే విధానం..

ఒక పొట్టేలు సంవత్సరానికి సగటున 60 పిల్లలు పుట్టిస్తుంది. కాబట్టి పొట్టేలు పుష్టిగా, చురుకుగా, బలంగా, దాని బరువు నాణత్య మెరుగ్గా ఉండాలి. ఆరోగ్యవంతమైనదిగా ఉండాలి. మాంసోత్పత్తికి పనికి వచ్చేదిగా ఉండాలి. కనీసం సంవత్సరం నుంచి రెండేళ్ల వయసు కలిగి ఉండాలి. ఒక గొర్రెకు రెండు పిల్లలు పుట్టి దానిలో ఒకటి మగది అయితే దానిని ఎంచుకోవడంలో ఎంతో లాభదాయకంగా పేర్కొనవచ్చు.

అనువైన జాతి జీవాలు..

తెలంగాణలో వాతావరణ పరిస్థితులు వేడిగా ఉంటుంది. కాబట్టి ఉన్నిని ఇచ్చే జాతుల కన్నా.. మాంసాన్ని అధికంగా ఉత్పత్తి చేసే జాతుల్ని ఎంచుకోవటం శ్రేయస్కరం.



నెల్లూరు జాతి గొర్రె

మాంసోత్పత్తికి అనువైనవి : 1) నెల్లూరు, 2) దక్కని 3) బళ్లారి జాతులు

నెలూరు : మగగొర్రె (పొట్టేలు)– 50 కిలోలు, ఆడ గొర్రె– 40 కిలోలు.

రకాలు : ఇందులో 3 రకాలు ఉంటాయి. జొడిపి, పల్లా, గోధుమ (బ్రౌన్). జాతి గొర్రెలు ఎక్కువగా నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్న ప్రాంతాల్లో ఉంటాయి.

దక్కని : పొట్టేలు 35– 40 కిలోలు, ఆడగొర్రె 25– 30 కిలోలు. ఇవి ఎక్కువగా మహారాష్ట్ర ప్రాంతాల్లో ఉంటాయి.

బళ్ళారి : మగగొర్రె 45– 55 కిలోలు. ఆడగొర్రె 30– 40 కిలోలు. ఇవి ఎక్కువగా కర్ణాటకలోని బళ్ళారిలో లభిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అధికంగా ఉంటాయి.

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 200 ఖాళీ ఉన్నాయి
గురువారం ప్రత్యేక సేవ	: తిరుప్పావడ



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	136	160

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

- శాఖాపూర్ టోల్‌గేట్ చార్జీలు పెంపు
- రూ.5 నుంచి రూ.30 వరకు పెరుగుదల
- నెలసరి పాసులు రూ.100 నుంచి రూ.565 వరకు..
- నేటి అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్న సవరించిన చార్జీలు

టోల్ తీశారు..!



శాఖాపూర్ టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ (ఫైల్)

అడ్డాకుల: హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై మహబూబ్‌నగర్ జిల్లా శాఖాపూర్ వద్ద టోల్‌గేట్ చార్జీలు పెరిగాయి. రోజువారి చార్జీలతో పాటు నెలసరి పాసుల రుసుము పెంచుతూ నిర్వాహకులు నిర్ణయించారు. వాహనాల రకాల ఆధారంగా రోజువారీ రాకపోకలకు రూ.5 నుంచి రూ.30 వరకు చార్జీలు పెంచగా.. నెలసరి పాసుల చార్జీలు మాత్రం రూ.100 నుంచి రూ.565 వరకు పెంచారు. దీంతో వాహనదారులపై భారం ఎక్కువగానే పడనుంది. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం శాఖాపూర్ వద్ద టోల్‌గేట్‌ను ప్రారంభించగా ఏటా సెప్టెంబర్ 1వ తేదీన చార్జీలు సవరిస్తారు. ఈసారి సవరించిన చార్జీలను గురువారం అర్ధ రాత్రి నుంచి అమలులోకి రానున్నాయి.

రోజువారీ చార్జీల వివరాలు

వాహన రకం	పాత చార్జీ (రూ.ల్లో) ఒక వైపు- రెండు వైపులా	కొత్త చార్జీ (రూ.ల్లో) ఒక వైపు- రెండు వైపులా
కారు, జీపు, వ్యాను	55-85	60-90
డీసీఎం, మినీ బస్సు	95-145	105-155
లారీ, బస్సు	195-290	205-310
భారీ వాహనాలు	315-470	330-500

చార్జీలు పెరగడం ఆరోసారి..

2009లో శాఖాపూర్ టోల్‌గేట్‌లో వాహనాల రాకపోకలు ప్రారంభం కాగా అప్పటి నుంచి ఏటా సెప్టెంబర్ 1వ తేదీ నుంచి చార్జీల సవరిస్తున్నారు. ఇప్పటి వరకు ఎనిమిది సార్లు చార్జీల సవరణ జరగగా వరుసగా చార్జీలను పెంచడం ఇది ఆరోసారి. తొలి ఐదేళ్ల చార్జీలను కొంత మేరకు పెంచినా.. తర్వాత రెండేళ్ల స్వల్పంగా తగ్గించారు. తాజాగా మరోసారి చార్జీలను పెంచడంతో మొత్తంగా ఆరు సార్లు చార్జీలు పెరిగినట్లయింది. టోల్‌గేట్ మీదుగా ప్రతిరోజు 17వేల నుంచి 18వేల వరకు వివిధ రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తాయి.

నాడు రూ.38... నేడు రూ.60

2009లో మొదటిసారి టోల్ చార్జీలను ప్రస్తుతం పెరిగిన చార్జీలతో పోలిస్తే రెట్టింపు అయినట్లయింది. 2006లో కుదిరిన ఒప్పందం ప్రకారం 2026 వరకు టోల్‌గేట్ కొనసాగనుంది. టోల్‌గేట్ మొదలైనప్పుడు మొదటి రకం వాహనాలు(కారు, జీపు, వ్యాను)కు ఒకవైపుకు రూ.38 వసూలు చేశారు. ప్రస్తుతం సవరించిన చార్జీలను తీసుకుంటే మొదటి రకం వాహనాలకు ఒకే వైపుకు రూ.60 చెల్లించాల్సి ఉంటుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇప్పటి వరకు ఒక రకం వాహనానికి రూ.22 పెరిగినట్లయింది. అదేవిధంగా మొదటి రకం వాహనాలకు నెలసరి పాస్‌కు 2009లో రూ.1154 వసూలు చేయగా. ఇప్పుడు ఇది రూ.1770 కి పెరిగింది. అంటే రూ.616లు పెరుగుదల కనిపిస్తోంది.

బస్సు చార్జీల్లో మార్పులుంటాయా..?

ఇంతకు ముందు వరుసగా రెండుసార్లు టోల్‌చార్జీలు తగ్గినప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల నుంచి వసూలు చేసే టోల్‌గేట్ టికెట్ ధరను రోడ్డు రవాణా సంస్థ తగ్గించలేదు. రోజూ ఇదే రోడ్డుపై రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులకు అధికారులు నెలవారి పాస్‌లు తీసుకుంటారు. ఈసారి నెలసరి పాస్‌ల ధరలు పెంచడంతో ఆర్టీసీ బస్సు చార్జీలపై ప్రభావం కనిపించే అవకాశముంది. టోల్‌గేట్ మీదుగా వెళ్లే ఆర్టీసీ ఆర్డినరి బస్సుల్లో 2009లో టోల్‌చార్జీని రూ.3 వసూలు చేశారు. ప్రస్తుతం ఆర్డినరీ బస్సులో రూ.4 టోల్ చార్జీ కింద తీసుకుంటున్నారు. అదే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అయితే మొదట రూ.4, ప్రస్తుతం రూ.5 వసూలు చేస్తున్నారు. అయితే నెలసరి పాస్‌లు తీసుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నది కొంత ఎక్కువగానే ఉంటోందని చెబుతున్నారు. ఈసారి పాస్‌ల చార్జీలు పెరిగిన నేపథ్యంలో బస్సు చార్జీల్లో మార్పులు ఉంటాయా, లేదా అనేది తెలియాల్సి ఉంది.

నెలవారీ పాస్‌ల ధరలు

వాహన రకం	పాత చార్జీ (రూ.ల్లో)	కొత్త చార్జీ (రూ.ల్లో)
కారు, జీపు, వ్యాను	1,670	1,770
డీసీఎం, మినీ బస్సు	2,925	3,100
లారీ, బస్సు	5,850	6,200
భారీ వాహనాలు	9,400	9,965

సమాంతర కాల్వ నీటి తరలింపు అడ్డగింత

అమరచింత (కొత్తకోట): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి భీమా ఫేజ్–2 సమాంతర కాల్వ ద్వారా నీటిని తీసుకెళ్లడానికి వచ్చిన అధికారులను జూరాల ఆయకట్టు రైతులు అడ్డుకుని వాగ్వాదానికి దిగిన సంఘటన బుధవారం జూరాల ప్రాజెక్టు వద్ద చోటుచేసుకుంది. జూరాల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో రావడం లేదని గత పక్షం రోజుల కిందట జూరాల ఆయకట్టుకు వారాబందిని ప్రకటించిన అధికారులు ఇక్కడి రైతులకు అన్యాయం చేస్తు భీమా ఫేజ్–2 కాల్వ ద్వారా నీటిని తరలించుకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో 6 టీఎంసీల నీరు నిల్వ ఉందని సమాంతర కాల్వ ద్వారా నీటిని విడుదల చేయడానికి భీమా అధికారులు ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. దీంతో మూళమళ్ళ, నందిమళ్ళ, ఈర్లదిన్నె గ్రామాలకు చెందిన రైతులు అక్కడికి వచ్చి షెట్టర్లు తెరవడానికి అడ్డుకున్నారు. దీంతో రైతులు, అధికారుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశానుసారమే నీటిని తీసుకెళ్తున్నామని కృష్ణా జలాలను తీసుకెళ్లడం లేదని కృష్ణానదిలో కలుస్తున్న భీమా నది వరద నీటిని తీసుకెళ్తున్నామని చెప్పడంతో రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు లెవల్ వరకు నీటి నిల్వను ఆపి ఎక్కువ నీటిని ముందుకు తీసుకువెళ్లాలని అధికారులను వెనక్కి పంపారు. కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలరాజు, పి.రాజు, సుధాకర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అన్నదాత మృతి



లక్ష్మయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నాగర్‌కర్నూల్ క్రైం: భూమికి సంబంధించిన నష్టపరిహారం అందక.. అనారోగ్యం క్షీణించి.. ఆస్పత్రికి చూయించుకోలేక ఓ అన్నదాత మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని ఉయ్యాలవాడలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు జిడ్డు లక్ష్మయ్య(38)కు గ్రామ శివారులో 83, 137 సర్వే నంబర్లలో ప్రభుత్వం లావుని పట్టా కింద ఎకరం పొలం ఇచ్చింది. ఆ పొలాన్ని గతేడాది సెప్టెంబర్‌లో పాలమూరు ఎత్తిపోతలలో భాగంగా సారంగం పనుల్లో కోల్పోయారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ అధికారులు ఆ రైతు నుంచి సంతకాలు కూడా తీసుకున్నారు. ఎకరాకు రూ.3.50 లక్షలు చెల్లిస్తామని చెప్పారు. ఇదే తరుణంలో కోర్టు ఆదేశానుసారం ఆ నష్టపరిహారాన్ని రూ.4.50 లక్షలకు పెంచారు. నేటికీ ఇవ్వాల్సిన నష్టపరిహారం మాత్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. తాను ఉన్న కాస్త భూమిని కోల్పోయి చేతిలో పనిలేక అనారోగ్యం పాలయ్యాడు. వచ్చిన రోగాన్ని బాగు చేసుకునేందుకు తన పరిస్థితి బాగా లేదని నాగర్‌కర్నూల్ ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో పరిస్థితి విషమించి బుధవారం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. లక్ష్మయ్యకు భార్య చిట్టెమ్మతోపాటు ఒక కూతురు ఉంది. రైతు లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, అలాగే తనకు రావాల్సిన భూ నష్టపరిహారాన్ని అందజేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతానికి నెమలి బలి



నాగర్‌కర్నూల్ క్రైం: బిజినేపల్లి మండలంలోని మంగనూర్ గ్రామంలో విద్యుదాఘాతానికి గురై బుధవారం ఓ జాతీయ పక్షి మృతిచెందింది. స్థానికుల కథనం ప్రకారం.. మంగనూర్ గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో తిరగాడుతున్న ఓ జాతీయ పక్షి విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. అక్కడి ఎలక్ట్రిసిటీ లైన్‌మన్ విద్యుత్ షాక్‌తో మృతిచెందిన నెమలిని నాగర్‌కర్నూల్‌కు తరలించి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. అనంతరం ఆ జాతీయ పక్షిని ఫారెస్ట్ అధికారులు బిజినేపల్లి ఆస్పత్రికి తరలించి పంచనామా నిర్వహించి అడవిలో ఖననం చేసినట్లు తెలిపారు.

మాకు న్యాయం చేయండి..!

పరిహారం విషయంలో న్యాయం చేయాలని ‘తుమ్మిళ్ల’ రైతుల వినతి



రైతులతో చర్చిస్తున్న అధికారులు

రాజోళి (అలంపూర్): నడిగడ్డ రైతుల భూములను సస్యశ్యామలం చేయడానికి మా భూములను కోల్పోతున్నామని.. అలాంటి మాకు న్యాయబద్ధంగా.. కోరుతున్న ప్రకారం పరిహారం ఇవ్వాలని తుమ్మిళ్ల రైతులు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌డీసీ అధికారి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో పరిహారం విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నిబంధనల ప్రకారం ఉన్న మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందిస్తామని చెప్పడంతో రైతులు ససేమిరా అన్నారు. రూ.6 లక్షలు పెట్టి పొలం కొన్న వారు ప్రభుత్వానికి రూ.లక్షకే మార్కెట్ ధర ప్రకారం ఇవ్వాలంటే ఎలా కుదురుతుందని.. మరికొందరు రూ.3 లక్షలు పెట్టి పొలం కొని భూమికి బలం చేకూరడానికి మరింత ఖర్చు పెట్టారని అలాంటి వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం భూములు కోల్పోతున్న వారంతా సన్నకారు రైతులేనని, ఈ భూమి కోల్పోతే ఇతర చోట వారికి భూమి లేకపోగా.. జీవనోపాధి కష్టతరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాలకు కూడా తుంగభద్ర నది నుంచి నీరు వస్తుందని దానితో పంటలకు నీటి ఇబ్బంది ఉండదని, ఇతర రైతులకు కూడా నీరు అంది పంటలు పండాలనే ఉద్దేశంతోనే తమ భూములు ఇస్తున్నామని పేర్కొన్నారు. కాబట్టి మేము కోరిన పరిహారం ఇవ్వలేకపోతే తక్కువ ధరకు భూములు ఇచ్చే వారి భూములను తీసుకుని, ఆ భూముల గుండా పనులు చేసుకోవాలని రైతులు తేల్చిచెప్పారు. రైతులకు న్యాయం జరిగే విధంగానే పరిహారం అందిస్తామని, రైతులను ఇబ్బంది పెట్టి పనులు ప్రారంభించమని అధికారులు పేర్కొన్నారు. ఒక దశలో ప్రభుత్వం ఇచ్చే ధర మాకు ఇష్టం లేదని.. రైతులు సమావేశం నుంచి బయటకు వెళ్లే ప్రయత్నం చేశారు. అధికారులు కల్పించుకుని కోల్పోతున్న భూమికి పరిహారంతోపాటు, వేసిన పంటకు కూడా నష్టపరిహారం చెల్లించే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఆర్డీఎస్ రైతులందరి కోసం తమ భూములను త్యాగం చేస్తున్న వారిని గుర్తించాల్సిన అవసరం ఉందని, పథకాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికీ చాలా మంది పొలాల్లో విత్తనాలు వేయకుండా బీడుగానే ఉంచుకున్నారని, ఒక వేళ పరిహారం ఇవ్వడం ఇబ్బందికరంగా ఉంటే ప్రభుత్వం ఇచ్చే ధరకే వేరే చోట వ్యవసాయ భూములను కొనివ్వాలని రైతులు అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈఈ శివరాజు, తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, వెంకటేష్‌నాయుడు, తిమ్మప్ప ఇతర రైతులు పాల్గొన్నారు.

అనర్థాలు ఇలా..

గర్భస్థ సమయంలో పోషకాహారం లేకపోవడంతో ఏడు, ఎనిమిది నెలల్లోనే కాన్పులు జరుగుతుండటంతో శిశువులు బలహీనంగా పుడుతున్నారు. గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాల్సి ఉన్నా.. అవన్నీ ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. రక్తహీనతకు గురయ్యేవారు నిరక్షరాస్యులు, గ్రామీణులే అధికంగా ఉంటున్నారు. మారుమూల గ్రామాల్లో గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ఏర్పాటు చేసిన కేంద్రాలు పర్యవేక్షణలేక ఆశించిన ప్రయోజనం కలగడంలేదు. పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఒక లీటర్ రక్తంలో 11 మి.లీ హిమోగ్లోబిన్ ఉండాలి. గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో 3నుంచి 6 మి.లీ ఉండటం వల్ల ఎర్రరక్తకణాలు గణనీయంగా పడిపోయి నీరసంగా మారుతున్నారు.


వనపర్తి జిల్లా ఆస్పత్రిలో పరీక్షల కోసం నిరీక్షిస్తున్న గర్భిణులు

రక్తహీనత!

సరిపోను రక్తంలేక గర్భిణుల పోరాటం

చాలామంది గర్భిణుల్లో రక్తహీనత కనపడుతోంది.. గ్రామాల్లోని వైద్యులు గర్భిణులకు ఒక్కసారి రక్తపరీక్ష చేసి చేతులు దులుపుకుంటున్నారు. అలాకాకుండా ప్రసవించే వరకు నాలుగైదుసార్లు పరీక్షలు జరిపి వారికి రక్తహీనత పెంపునకు దోహదం చేసే మార్గాలను చూపించడంలో ఏఎన్‌ఎంలు కీలక పాత్ర పోషించాలి. అప్పుడే గర్భిణులు రక్తహీనత నుంచి బయటపడతారు.

– జూన్ 20వ తేదీన ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి కలెక్టర్ శ్వేతా మహంతి చేసిన వ్యాఖ్యలివి.

– వనపర్తి టౌన్

- పోషకాహార లోపమే ప్రధాన కారణం
- అవగాహన కార్యక్రమాలు ప్రకటనలకే పరిమితం
- తరచూ పరీక్షలే పరిష్కారం

రక్తహీనతకు గురవుతున్న గర్భిణుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. అవగాహనలేమి, పేదరికం కారణంగా పౌష్టికాహారం లభించక పలువురు గర్భిణులు రక్తహీనతకు గురవుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. జిల్లాలో నెలకు పదుల సంఖ్యలో గర్భిణులకు రక్తం ఎక్కిస్తుండటమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ఏప్రిల్‌లో మొత్తం 658 మంది గర్భిణులు పరీక్షలు చేయించుకోగా 5–7 లోపు హెచ్‌బీ(హిమోగ్లోబిన్) ఉన్న వారు 59 మంది, 8–11 ఏళ్లలోపు ఉన్నవాళ్లు 599 మంది ఉన్నట్లు తేల్చారు. ఇక మేనెలలో 758 మందికి పరీక్షలు చేయగా 21 మంది, జూన్‌లో 1,176 మందికి 78 మంది, జూలైలో 1,121 మందికి 18 మంది, ఆగస్టు 29వ తేదీ వరకు 1,118 గర్భిణులు పరీక్షలు చేయించుకోగా 24 మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ప్రతినెలా బ్లడ్‌బ్యాంకు నుంచి 13నుంచి 20మంది గర్భిణులకు రక్తం అందజేస్తున్నారు. ఇలా ఏప్రిల్‌లో 78మందికి, జూన్‌లో 24 మందికి, జూలైలో 25 మందికి, ఆగస్టులో ఇప్పటి వరకు 18మందికి రక్తం అందించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

అందని పోషకాహారం

పట్టణాలు, పెద్దగ్రామాల్లో తప్పా.. మారుమూల పల్లెలు, తండాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆశించిన స్థాయిలో పౌష్టికాహారం అందడం లేదు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద ఒకపూట సంపూర్ణ పౌష్టికాహారం అందజేయాలి. బలహీనంగా ఉన్నవారికి గుర్తించి రోజువాటితోపాటు అదనంగా గుడ్డు, పాలు ఇవ్వాలి. పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండటం, గర్భిణుల్లో రక్తహీనత తగ్గే అవకాశం ఉంది. కాని ఇవేవీ ఆశించిన స్థాయిలో జరగడంలేదని తెలుస్తోంది.

బ్లడ్‌బ్యాంక్ నుంచి జిల్లా ఆస్పత్రిలో రక్తం అందించిన వివరాలు

నెల	గర్భిణులు	ఇతరులు
జనవరి	02	15
ఫిబ్రవరి	14	21
మార్చి	17	17
ఏప్రిల్	48	48
మే	25	74
జూన్	28	42
జూలై	8	20
ఆగస్టు (28వరకు)	18	29

రక్తహీనత నుంచి గట్టెక్కేందుకు..

1. ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, ఖర్జూలు, బీట్‌రూట్ తీసుకోవాలి.
2. బెల్లం, వేరుశనగ, రాగిజావ తీసుకోవాలి.
3. సమయానుకూలంగా పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి.
4. నిర్దిష్ట సమయంలో వైద్యులను సంప్రదించాలి. వారి సూచన మేరకు ఐరన్ మందులు వాడాలి.
5. శుభ్రత పాటించకపోతే వ్యాధులు సోకి రక్తహీనతకు గురవుతారు.

పోషకాహారం తీసుకోవాలి



చిన్న వయస్సులో పెళ్లి చేయడం, సమతుల్య ఆహారం తీసుకోకపోవడం గర్భిణులకు రక్తహీనత రావడానికి కారణమవుతాయి. గర్భస్థ సమయంలో పోషకాలతో కూడిన భోజనం చేయాలి. తమకే కాకుండా బిడ్డకూ అవసరమైన పోషకాలు తీసుకోవాలి. కనీసం 10 మి.లీ రక్తం ఉండేలా చూసుకోవాలి.

– శ్రీనివాసులు, డీఎంహెచ్‌ఓ, వనపర్తి

ఎనిమిది నెలల సమయంలో..



వనపర్తి జిల్లాకేంద్రంలోని పీర్లగుట్టకు చెందిన ఈ గర్భిణి పేరు సంధ్య. తాజాగా జిల్లా ఆస్పత్రిలో చేరింది. కేవలం 5.2 మి.లీ రక్తం ఉందని గుర్తించిన వైద్యులు బ్లడ్‌బ్యాంక్ నుంచి రక్తం తెప్పించి ఎక్కించారు. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెల గర్భిణి.


గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో
- ఎగువ నుంచి జూరాలకు సైతం పెరిగిన నీటి రాక
- ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల పునఃప్రారంభం
- ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

పరుగున వస్తున్న కృష్ణమ్మ!


నారాయణపూర్ నుంచి కృష్ణా నదిలో కలుస్తున్న వరద

ఆశలు రేపుతున్న ఎగువ ప్రాజెక్టులు

కర్ణాటక, మహారాష్ట్ర వైపు కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ జూరాల ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద భారీగా చేరుతుండడంతో జూరాల ఆయకట్టు రైతుల్లో సాగునీటిపై ఆశలు రేకెత్తుతున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 125.47 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అయితే ఆల్మట్టికి 27,885 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. ఇక నారాయణపూర్ ప్రాజెక్టుకు కూడా ఇన్‌ఫ్లో పెరగడంతో 7,613 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి వరద పెరగడం.. కర్ణాటక, తెలంగాణలోనూ వర్షాలు కురుస్తుండడంతో జూరాలకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది.

జూరాలకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

మంగళవారం రోజు కేవలం 3,579 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా బుధవారం రాత్రి వరకు 15వేల క్యూసెక్కులు పెరిగింది. దీంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

సాక్షి, గద్వాల: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నది పరవళ్లు తొక్కుతుంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పెరగడంతో జలకళ సంతరించుకున్నాయి. ఆయా ప్రాజెక్టులు పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువవుతుండడమే కాకుండా మహారాష్ట్రలో వర్షాల కారణంగా ఔట్‌ఫ్లో కూడా పెరిగింది. దీంతో దిగువన ఉన్న జూరాలకు సైతం ఇన్‌ఫ్లో పెరిగింది. ఆల్మట్టి ప్రాజెక్టు పవర్‌హౌస్ ద్వారా 30వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం ద్వారా రోజువారీగా కాల్వలకు విడుదల చేసే రీ జనరేటింగ్ వాటర్, పవర్‌హౌస్ ద్వారా విడుదలయ్యే నీరు కూడా కృష్ణానదిలో కలుస్తుండడం, వారం రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ఒక్కసారిగా ఆల్మట్టి ప్రాజెక్టుకు వరద పెరిగింది. తద్వారా జూరాలకు మరింత వరద వచ్చే అవకాశముండడంతో జూరాల నుంచి ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల పునఃప్రారంభించారు.

ఎత్తిపోతల పథకాలకు..

ఎగువ నుంచి 15వేల క్యూసెక్కుల వరద వస్తుండటంతో జూరాల జలాశయంలో నీటిమట్టం పెరుగుతోంది. జూరాల పూర్తి స్థామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి ప్రధాన కాల్వ ద్వారా 520 క్యూసెక్కులు, ఎడమ ప్రధాన కాల్వ ద్వారా 933 క్యూసెక్కులు, సమాంతర కాల్వ ద్వారా 45 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఇటీవల జూరాలకు వరద ఉండడంతో ఎత్తిపోతల పథకాలకు 18రోజుల పాటు నీరు వదిలిన అధికారులు వరద తగ్గగానే నిలిపివేశారు. ప్రస్తుతం జూరాలకు వరద పెరగడంతో మళ్లీ ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల పునఃప్రారంభించారు. భీమా స్టేజ్–1కు 650 క్యూసెక్కులు, భీమా స్టేజ్–2 ద్వారా 850 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల నీరు పంపింగ్ చేస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే, నెట్టెంపాడుకు ఇంకా నీటి పంపింగ్ ప్రారంభం కాలేదు.

> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.


పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు

ప్రాజెక్ట్ రిపోర్టు

- **18,000** ఎకరాలు.. రిజర్వాయర్ వైశాల్యం
- **23** అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం
- **2.55** టీఎంసీలు నీటి నిలువ సామర్థ్యం
- **18.75** అడుగులు ప్రస్తుత నీటిమట్టం

పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు



పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం



ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.

పట్టుబడిన గంజాయి కేజీల్లో..

ఖమ్మం	14
మంచిర్యాల	30
కాజీపేట	36
వరంగల్	306

జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు

ఖమ్మం	1
మంచిర్యాల	1
కాజీపేట	3
వరంగల్	9





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

‘కోణార్క్’లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

వచ్చే ఏడాది
'భగీరథ' నీళ్లు అందిస్తాం..


వివరాలు తెలుపుతున్న అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, పక్కన మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ, జెడ్పీచైర్మన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

'మిషన్ భగీరథ' సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి

- సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని అధికారులకు ఆదేశం
- అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేయాలి
- ఎన్ని ఇబ్బందులున్నా అధిగమించాలి
- నాణ్యత పాటించని వారిపై చర్యలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రతి ఇంటికీ నల్లా ద్వారా నీళ్లు ఇవ్వకుండా ఎన్నికల్లో ఓట్లు అడుగనన్న సీఎం కేసీఆర్ హామీ నెరవేరేలా అక్టోబర్ నెల చివరి కల్లా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని పనులు వేగవంతం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ ప్రగతిపై బుధవారం మహబూబ్‌నగర్‌లోని జెడ్పీ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల వారీగా జరిగిన, జరుగుతున్న, చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇబ్బందులను అధిగమించాలి

ఎన్ని ఇబ్బందులు వచ్చినా అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేసి 2018 జనవరి 1వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు అందించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు. పైప్‌లు వేసి పూడ్చకుండా వదిలేయడంతో కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పైప్‌లు వేసిన వెంటనే పూడ్చాలని చెప్పారు. ఇకపై పూడిస్తేనే బిల్లులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2019లో ఎన్నికలు ఉన్నాయని, ఏడాది ముందుగానే నీళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పైప్‌లైన్ల ఏర్పాటుకు జాతీయ రహదారులు, రైల్వే క్రాసింగ్‌లు, భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా అదనంగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు అవసరం ఉంటే వాటి ప్రతిపాదనలు మూడురోజుల్లో కలెక్టర్లకు నివేదించాలని అధికారులకు సూచించారు. వెంటనే మంజూరు చేయిస్తామని చెప్పారు.

త్వరలోనే పనులను పరిశీలిస్తాం..

త్వరలోనే ఉమ్మడి జిల్లాలో మిషన్ భగీరథ పనులను ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి పరిశీలిస్తామని మంత్రులు చెప్పారు. ఏచిన్న సమస్య లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. సెప్టెంబర్ 1వ తేదీనుంచి గ్రామాల్లో రైతు కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అంతలోపు వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాల్లో రైతుల సమగ్ర సమాచారాన్ని స్థానిక అధికారులకు అందించాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని రెండు మండలాల్లో అక్టోబర్ నాటిని పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అధికారులకు సూచించారు. మన్యంకొండ సంపు పనులను వేగం పెంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజు, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీధర్, జోగులాంబ గద్వాల కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ, జెడ్పీ సీఈఓ కొమరయ్య, మిషన్ భగీరథ ఎస్ఈ చెన్నరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ జగన్‌మోహన్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడికి 'కీర్తి పురస్కారం'


శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్‌తో వెంకటేశ్వర్‌రావు

సాక్షి, నాగర్‌కర్నూల్: పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం ప్రకటించిన కీర్తి పురస్కారాన్ని ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఎం.వెంకటేశ్వర్‌రావు బుధవారం అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ పురస్కారాన్ని అందజేశారు. వనపర్తి జిల్లా కనిమెట్ట గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు పలుపత్రికల్లో చేసిన సేవలను గుర్తిస్తూ తెలుగు యూనివర్సిటీ 2017సంవత్సరం పురస్కారానికి ఎంపిక చేసింది. వెంకటేశ్వర్‌రావు 'చదువుకోవాలి' చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ తనను తెలుగు యూనివర్సిటీ గుర్తించి సత్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది మహబూబ్‌నగర్ జిల్లా పాత్రికేయులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తా..

సినీనటుడు రాజీవ్ కనకాల


హేమాజీపూర్ పాఠశాలలో సినీనటుడు రాజీవ్ కనకాల

బాలానగర్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని.. పాఠశాలలో సౌకర్యాల కల్పనకు తన వంతుగా చేయూతనిస్తానని సినీ నటుడు రాజీవ్ కనకాల వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం హేమాజీపూర్ గ్రామంలోని పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా చదువుకోవాలని, కంప్యూటర్ విద్య కోసం ప్రొజెక్టర్‌ను అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, పాఠశాలలో ఇంకా ఏమైనా అసౌకర్యాలు ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన వ్యవసాయ క్షేత్రం గ్రామ శివారులోనే ఉన్నందున.. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని రాజీవ్ వెల్లడించారు. గ్రామ సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, నర్సింహారెడ్డి, యాదయ్య, బాబుతో పాటు హెచ్‌ఎం మసూద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి


కలెక్టరేట్‌లో డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలోని టీఎన్‌జీఓ భవనం నుంచి గడియారంచౌరస్తా, అశోక్ టాకీస్ చౌరస్తా, కలెక్టరేట్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. స్తూపానికి నివాళులర్పించి నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజీఏసీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నకిష్టప్ప, టీజీఓ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎంతోకాలంగా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును విజయవంతం చేయడంలో ఉద్యోగులదే కీలక పాత్ర అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. సెప్టెంబర్ 1న ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అన్ని ఉద్యోగ సంఘాలు పోరాటం చేసేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు బక్క శ్రీనివాసులు, రాజేశ్, రాజగోపాల్, శంకర్, బాలస్వామి పాల్గొన్నారు.

4నుండి 'కళా ఉత్సవం'

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా స్థాయి 'కళా ఉత్సవం' కార్యక్రమాన్ని సెప్టెంబర్ 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు డీఈఓ సోమిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక అంబేద్కర్ కళా భవన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 'ఏకైక భారత దేశం, శ్రేష్ఠమైన భారత్' అంశంపై నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, నృత్యం, రంగస్థలం, దృశ్యనాటికల పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని 9, 10 తరగతులతో పాటు ఇంటర్ విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వొచ్చని డీఈఓ వివరించారు.

పాలమూరు వైద్యకళాశాల పరిశీలన

- తృతీయ సంవత్సరానికి వసతులపై ఎంసీఐ బృందం ఆరా
- సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచన
- ఆస్పత్రి పరిసరాలు, వార్డులు, రికార్డుల పరిశీలన


జనరల్ ఆస్పత్రిలో పరిశీలిస్తున్న ఎంసీఐ సభ్యులు

పాలమూరు: మహబూబ్‌నగర్‌లోని జిల్లా జనరల్ ఆస్పత్రి, పాలమూరు వైద్య కళాశాలను బుధవారం ఎంసీఐ బృందం ఆకస్మికంగా సందర్శించింది. కళాశాలలో తృతీయ సంవత్సరం నిర్వహించడానికి అవసరం అయిన వసతులు, స్థానికంగా ఉన్నాయా? లేదా అనే అంశంపై పరిశీలన చేయడానికి జిల్లా అధికారులకు ఏమాత్రం సమాచారం లేకుండావచ్చారు. దీంతో ఏర్పాట్లు చేయడంలో కళాశాల, ఆస్పత్రి అధికారులు ఇబ్బందిపడ్డారు. ఎంసీఐ బృందంలో ప్రొఫెసర్ రాహుల్, ఓం ప్రకాష్ మిశ్ర, ప్రొఫెసర్ సక్సెనా ఉండగా వారికి డీఎంఈ రమేష్‌రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకిషన్ వివరాలు వెల్లడించారు. ఉదయం 9గంటల సమయంలో ఎంసీఐ బృందంలో ఒక సభ్యుడు నేరుగా మెడికల్ కళాశాకు వచ్చి పరిసరాలు పరిశీలించారు. అప్పటికే ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలను శుభ్రం చేయడం గమనించాడు. ఆ తర్వాత ఇద్దరు సభ్యులు వచ్చిన తర్వాత ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో సమావేశమయ్యారు. అక్కడి నుంచి ఒక్కొక్కరుగా విడిపోయి పరిశీలన చేశారు. జనరల్ ఆస్పత్రికి చేరుకొని మొదట ఆస్పత్రి ఓపీ తనిఖీలు చేశారు. ఆ తర్వాత సర్జికల్ వార్డులో పదిరోజుల నుంచి ఎన్నికేసులు వచ్చాయి.. ఎన్నింటికి పరిష్కారం చూపించారనే విషయంపై క్షుణంగా పరిశీలించారు. తర్వాత లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, చిన్నపిల్లల విభాగం, స్కానింగ్ సెంటర్స్, శిశు సంజీవని, రక్త పరీక్షల విభాగం, ల్యాబ్‌ను తనిఖీలు చేశారు. అదేవిధంగా వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడారు. గత 15రోజుల ఓపీ, కేషీట్‌లను పరిశీలించారు.

వసతులు సమకూర్చుకోండి

ఇప్పుడు ఉన్న వసతులు, అవసరాలు తీరుస్తున్నా మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు మీ దగ్గర లేవు.. వెంటనే వాటిని ఏర్పాటు చేసుకోవాలని అని ఆస్పత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం కళాశాల రెండు తరగతుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినా తృతీయ సంవత్సరానికి ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు.

గులాబీదే గెలుపు..

- వచ్చే ఎన్నికల్లోనూ 14నియోజకవర్గాల్లో మావే..
- విలేకరుల సమావేశంలో మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డి
- కాంగ్రెస్ నేతల కుట్రలు పారవనేది స్పష్టం
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రాజెక్టులు నిర్మించి తీరుతాం


మాట్లాడుతున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: రాబోయే సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14నియోజకవర్గాల్లో గులాబీ జెండానే ఎగురుతుందని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రాజెక్టులు నిర్మించి పాలమూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. అఖిలపక్షం పేరిట విపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు వారిని నమ్మరని అన్నారు. మహబూబ్‌నగర్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి, గువ్వల బాలరాజు, అంజయ్యయాదవ్, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బి.శివకుమార్‌తో కలిసి బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అఖిలపక్షం పేరిట 14నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేపట్టడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. వారి చేష్టలకు నవ్వాలో, ఏడవాలో అర్థంకాని పరిస్థితి నెల కొందని మంత్రి జూపల్లి వ్యాఖ్యానించారు. 70ఏళ్లపాటు అధికారంలో ఉండి ఏ ఒక్కరోజు పాలమూరు ప్రాంతాన్ని పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఉద్యమ నాయకుడు సీఎం కుర్చీలో ఉన్నందు వల్లే గతేడాది శ్రీశైలం ప్రాజెక్టు నిండకపోయినా కేఎల్‌ఐ ద్వారా మార్చి వరకు పంపింగ్ చేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు కేఎల్‌ఐ కింద కేవలం కాల్వలు తవ్వి వదిలేశారని, సీమాంధ్ర పాలకులు కృష్ణాజలాలను పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు, సాగర్ ద్వారా డెల్టా ప్రాంతానికి నీరు తరలిస్తున్నా కిమ్మనలేదని విమర్శించారు. డిండికి నీటి తరలింపు వల్ల పాలమూరు ఆయకట్టుకు ఏమాత్రం నష్టంలేదని జూపల్లి స్పష్టం చేశారు.

మీ హయాంలో మేం అడ్డుకున్నామా?

ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో కాంగ్రెస్ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి లక్ష్మారెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల కింద ముంపునకు గురయ్యే చోట తాము ఎప్పుడైనా ధర్నాలు చేశామా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులు నిర్మిస్తే సీఎం కేసీఆర్‌కు మంచిపేరు వస్తుందనే దుష్టఆలోచనతోనే కాంగ్రెస్ నేతలు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని విమర్శించారు. ముదిరెడ్డిపల్లి శివారు భూములకు ఎకరాకు రూ.1.30లక్షలు, పోలేపల్లి శివారు భూములకు రూ.65వేలు చెల్లించారన్నారు. ఒకే దగ్గరున్న భూములకు వేర్వేరు ధరలు ఎలా చెల్లించారో సమాధానం చెప్పాలన్నారు.

గ్రామాల్లో అడుగు పెట్టనివ్వం

తాము తలుచుకుంటే కాంగ్రెస్‌తో సహావిపక్ష నేతలను గ్రామాల్లో అడుగు పెట్టనీయబోమని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హెచ్చరించారు. లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టవద్దని సూచించారు. తమను అనవసరంగా రెచ్చగొట్టవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకుండా అడ్డుతగిన ముఖాలే ఈ రోజు ప్రాజెక్టులకు అడ్డుతగులుతున్నాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతల పిచ్చి పనుల వల్లే ప్రస్తుత పాలమూరు–రంగారెడ్డి కింద డిస్ట్రిబ్యూటరీ పనులకు టెండర్లు నిలిచిపోయాయన్నారు. రైతులకు ఎంతో మేలు చేకూర్చే సమగ్ర భూసర్వే పనులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు.

అభివృద్ధి పనులను చూసి ఆదరిస్తారు

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి


టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ : అభివృద్ధి పనులను చూసి ప్రజలు టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తారని, తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, అభివృద్ధి పనులను చూసే ఇతర పార్టీల నాయకులు టీర్‌ఎస్‌లో చేరుతున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్‌లోని ఆయన నివాసంలో బుధవారం ఊట్కూర్ మండలం వల్లంపల్లి బీజేపీ గ్రామ సర్పంచ్ కిష్టప్పతో పాటు దాదాపు 100మంది కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరారు. వారిలో నారాయణ, ఎం.శేఖర్, నర్సిములు, వెంకటయ్య, ఆనంద్, అంజప్ప, చిన్నబాలప్ప తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఊట్కూర్ జెడ్పీటీసీ సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, మక్తల్ మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్, ఊట్కూర్, మక్తల్ మండలాల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘పాలమూరు’పై బహిరంగ చర్చకు సిద్ధం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఎమ్మెల్యే అసత్య ప్రచారం మానుకోవాలి
- పాలమూరును అడ్డుకుంటున్నది కాంగ్రెస్సే..


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్ : ఉమ్మడి జిల్లాలో పచ్చని పంటలను సాగు చేసుకునేందుకు సీఎం కేసీఆర్ పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయిస్తున్నారని, కరువును పారదోలి, రైతుల జీవితాలను మార్చేందుకు ప్రయత్నం చేస్తుంటే, కొంతమంది కాంగ్రెస్ నాయకులు అడ్డు తగులుతూ రైతు ప్రయోజనాలను కాలరాస్తున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిపై భాష మార్చుకోవాలని హితవుపలికారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. తప్పుడు ఆరోపణలతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేవలం 6.93టీఎంసీల నీరు నిల్వ ఉండే జూరాల నుంచి 2టీఎంసీల నీరు ఎలా తీసుకెళ్తారో వారికే తెలియాలన్నారు. నీటిలభ్యత అధికంగా ఉండే శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి వరద వచ్చే 60రోజుల పాటు రోజుకు 1.5టీఎంసీల చొప్పున 90టీఎంసీల నీటిని తరలించేందుకు జీవో నెంబర్లు 105, 107లో పేర్కొన్నారని తెలిపారు.

బహిరంగ చర్చకు సిద్ధం

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఈ అంశాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఎమ్మెల్సీ కసిరెడ్డి అన్నారు. త్వరలోనే రైతులతో చిల్వేరు వద్ద బహిరంగ చర్చ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కల్వకుర్తి పథకంలో 37,774 ఎకరాలను అక్రమంగా తొలగించారన్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు. ఏదిఏమైనా కేఎల్‌ఐ పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తాలూకా మాజీ ఇన్‌చార్జ్ బాలాజీసింగ్, కల్వకుర్తి వైస్‌ఎంపీపీ పర్వతాలుగౌడ్, కార్మిక నాయకులు సూర్యప్రకాష్‌రావు, వెల్దండ సంజీవ్‌యాదవ్, భూపతి రెడ్డి, గోలిసురేందర్‌రెడ్డి, మల్లేష్‌ముదిరాజ్, సర్పంచ్ బన్నె శ్రీను, గిరి శ్రీను, బన్నెశ్రీధర్ పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తులు పెరగాలి

- నూతన వంగడాలను సృష్టించాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- కేవీకే ఆధ్వర్యాన మదనాపురంలో ‘సంకల్పంతో సిద్ధి’
- హాజరైన ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న మంత్రి కృష్ణారావు, వేదికపై నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల తదితరులు

మదనాపురం: నూతన వంగడాలను సృష్టించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి ఆహార ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా శాస్త్రవేత్తలు పనిచేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆహార ఉత్పత్తుల్లో మిగతా దేశాలను పోల్చి చూస్తే భారతదేశం వెనుకబడి ఉందన్నారు. మనకంటే స్వాతంత్ర్యం వెనుక వచ్చిన దేశాలు ఆహార ఉత్పత్తుల్లో ముందున్నాయని తెలిపారు. బుధవారం మదనాపురం మార్కెట్ యార్డులో కేవీకే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంకల్పంతో సిద్ధి కార్యక్రమానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎంపీ.జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆహార ధాన్యాలు, కూరగాయల సాగులో రైతులకు నూతన పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయంలో ఉన్న లోపాలను గుర్తించాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను పండించాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంఘాల కమిటీలు ఏర్పాటుచేసి పండిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రూ.6వేల కోట్లు కేటాయిస్తుందని చెప్పారు.

‘పాలమూరు’ పథకానికి కేంద్రం నిధులు ఇవ్వాలి

ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చి జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని అన్నారు. ఆంధ్రాలో పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి, తెలంగాణలో ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కేవీకే వారు ప్రొటోకాల్ పాటించకపోవడం, బ్యానర్‌లో సీఎం ఫొటో పెట్టకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా చూడాలని సూచించారు.

కేవీకేకు ఇప్పుడు గుర్తొచ్చామా?


మాట్లాడుతున్న ఎంపీ జితేందర్ రెడ్డి

కేవీకే ఎవరి పరిధిలో పనిచేస్తుందో అర్థం కావడంలేదని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్నట్లు చెబుతున్నా, రాష్ట్రంలో కేవీకే పరిధిలో చేపడుతున్న ఏ కార్యక్రమ సమాచారం ఇవ్వడంలేదన్నారు. తాను గతంలోనూ పార్లమెంట్ సభ్యుడిగా పని చేశానని, ఈసారి గెలిచిన మూడేళ్ల తరువాత నన్ను ఇక్కడికి ఆహ్వానించారని చెప్పారు. మొట్టమొదటిసారిగా పిలిచినందుకు కేవీకే సంకల్పం ఏమిటో తెలుసుకుందామని వచ్చానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సాహిస్తున్నారని, కేవలం వ్యవసాయ రంగానికే రూ.25వేల కోట్లు కేటాయించారని అన్నారు.

రైతులకు ఎలాంటి మేలు చేశారో తెలపండి

కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) వలన ఈ ప్రాంత రైతులకు ఎలాంటి మేలు చేశారో ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ రెండుమూడేళ్లలో చేసిన కార్యక్రమాలను వెల్లడించాలంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, సర్పంచ్ ఆవుల భాగ్యమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వెంకట్‌నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి భీంరెడ్డి, తహసీల్దార్ కె.సింధూజ, ఎంపీడీఓ సుదర్శన్, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రవీందర్‌రెడ్డి, బాలకృష్ణ, చాంద్‌పాష, ప్రవీణ్‌రెడ్డితో పాటు కేవీకే శాస్త్రవేత్తలు బికె.సింగ్, రాజేందర్‌రెడ్డి, మస్తానయ్య, అనిత, పూజచౌదరి పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో
రవి: జయ జానకి నాయక
రమణ: అర్జున్‌రెడ్డి
రామకృష్ణ: వివేకం

సాక్షి నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు | 31 | 2017
మన నాగర్‌కర్నూల్



'హరిత' లక్ష్యాన్ని పూర్తిచేయాలి

తెలకపల్లి: హరితహారం లక్ష్యాలను పూర్తిచేయాలని ఈజీఎస్ ఏపీఓ మల్లికార్జున్ అన్నారు. మండల పరిధిలోని ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఏపీఓ మల్లిఖార్జున్ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఆవరణ, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో 40వేల మొక్కలను నాటాలని, హరితహారాన్ని అందరూ ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

కందనూలు : నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ నాన్‌గెజిటెడ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ మద్ధతును తెలుపుతూ జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్‌కు పాలెం లోని ఆయన కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా.సాయినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఈ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని చెప్పారు. దీని రద్దు చేసేవరకు పోరాడుతామని పిలుపునిచ్చారు.

పాత పింఛన్ సాధన దీక్షకు తరలిరావాలి

సెప్టెంబర్1న జిల్లా కేంద్రంలో నిర్వహించే పాతపింఛన్ సాధన దీక్షకు ఉద్యోగులందరూ తరలిరావాలని బిజ్నాపల్లి టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు నిరంజన్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని మంగనూరులో జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు హాజరైన మండల విద్యాశాఖ అధికారి భాస్కర్‌రెడ్డికి సామూహిక సెలవు పత్రాలు ఉపాధ్యాయులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ పాత పింఛన్ విధానాన్ని తీసుకువచ్చేవిధంగా ప్రస్తుత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుగా జిల్లా కేంద్రంలో తలపెట్టిన నిరసన ర్యాలీకి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ ఉద్యోగులు స్నేహలత, సుభాషిణి, అరుణ, లక్ష్మన్, శ్రీశైలం పాల్గొన్నారు.



జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



తిమ్మాజీపేటలో...

తిమ్మాజిపేట: ప్రభుత్వం పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ బుధవారం ఎంఈఓ కార్యాలయ సిబ్బందికి ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాజేశ్వర్‌రెడ్డి, శ్రీధర్ రావు, పాపయ్య, సువర్ణ, మధు, శోభ, లలిత, మాధవి, కౌసల్య ఉన్నారు.

తెలకపల్లి: సెప్టెంబర్ 1న కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌తో ఈ నెల ఒకటిన సామూహిక సెలవుకు పూర్తి మద్ధతు తెలుపుతున్నట్లు డీటీఎఫ్ తెలకపల్లి శాఖ తీర్మానించినట్లు కమిటీ అధ్యక్షుడు సీతారాం, కార్యదర్శి బుచ్చిబాబులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్1న సీపీఎస్ కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే ఉద్యోగులు చేపట్టిన సామూహిక సెలవు ద్వారా నిరసన కార్యక్రమానికి డీటీఎఫ్ పూర్తి మద్దతు నిస్తుందని పేర్కొన్నారు.

Zone Guide

నేడు దళిత చట్టాలపై అవగాహన

తెలకపల్లి: మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు దళితులు, వారి హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా నాయకులు గుగ్లిళ్ల ప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రేపు టీఆర్‌ఎస్ నియోజవర్గస్థాయి సమావేశం

నాగర్‌కర్నూల్: స్థానిక రూబీ గార్డెన్స్‌లో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు టీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా నాయకులు ఈశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యనాయకులు పాల్గొనాలని తెలిపారు.

ఏబీవీపీ సభ్యత్వ నమోదు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలతోపాటు జూనియర్ కళాశాలలో బుధవారం ఏబీవీపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు సైదులు, వెంకటేష్, నరేష్, బాలపీరు, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 5న గంగిరెద్దుల హక్కుల పోరాట సమితి సమావేశం

నాగర్‌కర్నూల్‌రూరల్: సెప్టెంబర్ 5న గంగిరెద్దుల సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బాబూ జగ్జీవన్‌రాం భవనంలో ఏర్పాటు చేస్తున్నట్లు గంగిరెద్దుల సంఘం జిల్లా అధ్యక్షుడు సహదేవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'కమీషన్ల కోసమే కాల్వల వెంట తిరుగుడు'

నాగర్‌కర్నూల్: గతంలో కాంట్రాక్టర్లను బెదిరించి కమీషన్లు వసూలు చేసిన నాగం జనార్దన్‌రెడ్డి ప్రస్తుతం కమీషన్లు లేక మళ్లీ బెదిరింపులకు పాల్పడి వసూలు చేసేందుకు కాల్వ వెంట తిరుగుతున్నారని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రఘుంనదన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, టీడీపీలు ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయాయని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులపైనే దృష్టిసారించి వాటిని పూర్తి చేసిందన్నారు. పాలమూరు–రంగారెడ్డి పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని, కాంట్రాక్టర్లకు చెల్లింపులు కూడా ఎక్కడా ఆగడం లేదన్నారు. నాగం జనార్దన్‌రెడ్డి పాలమూరు ఎత్తిపోతలను అడ్డుకోవాలని కోర్టు కేసులు వేశారని, అది వీలుకాకపోవడంతో ఇప్పుడు అవినీతి అంటూ తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని భయపెట్టేందుకు కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలు ప్రయత్నిస్తున్నారని, ఇలాగే ఆరోపణలు చేస్తే గ్రామాల్లో రైతులు తిరగబడతారని హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, నాయకులు ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కాంప్లెక్స్ సమావేశం



ఉపాధ్యాయులతో ప్రార్థన చేయిస్తున్న ఎంఈఓ

తాడూరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశం బుధవారం ముగిసింది. రెండో రోజు ఎంఈఓ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలపై ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు సూచనలు, సలహాలిచ్చారు. ఉదయమే హాజరైన ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలచే ఎమ్మార్సీ ఎదుట ప్రార్థన చేశారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదువులో వెనకబడిన విద్యార్థులను ఏ–గ్రేడ్‌లోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భాషాభివృద్ధిపై పట్టు సాధించాలి

హిందీ భాషాభివృద్ధిపై ఉపాధ్యాయులంతా పట్టు సాధించాలని సీనియర్ హిందీ ఉపాధ్యాయుడు సురేందర్‌బాబు కోరారు. బుధవారం స్థానిక సిర్సవాడ ఉన్నత పాఠశాల ఆవరణలో హిందీ భాషపై కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోజు రోజుకు భాషాపరంగా వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని తరగతిలో విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే పద్ధతిలో బోధించాలని సీఆర్పీ వెం కటయ్య, విజయలక్ష్మిలు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ మీటింగ్‌లో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా?

మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ ఆగ్రహం

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ బండి శాంతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దముద్దునూర్ పీహెచ్‌సీ ఆస్పత్రి సూపరింటెండెంట్ శాఖకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తుండగా నాగర్‌కర్నూల్ జెడ్పీటీసీ కొండా మణెమ్మ కలగజేసుకుని ఇటీవల రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీలో భాగంగా కాలం చెల్లిన పతంజలి జ్యూస్‌ను విద్యార్థినులకు అందజేయడంతో అవి సేవించిన బాలికలు అస్వస్థతకు గురి కాగా రహస్యంగా వైద్యం చేయించారని, ఒకవేళ వారికి ప్రమాదం జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించేవారని ప్రశ్నించారు. ఈ విషయంలో స్పష్టతనివ్వాలని, లేనిపక్షంలో తాను ఎంత దూరమైనా విషయాన్ని తీసుకెళ్తానని, జెడ్పీ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిలదీస్తానని హెచ్చరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవేందర్ శాఖకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తుండగా నాగనూల్ సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ తమ గ్రామంలో బ్యాంకు ముందు గుంత తీసి రెండు నెలలు గడుస్తున్నా మూయడంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో చెప్పాలని సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో ఏఈ మాట్లాడుతూ ఇంటింటికి నల్లా ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గుంతలు తీయడం జరిగిందని, వాటిని తక్షణం మూసివేసి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలు శాఖలకు సంబంధించిన అధికారులు శాఖా పనితీరుపై సమీక్షలో వెల్లడించారు. ఎంపీడీఓ పండరీనాథ్, వైస్ ఎంపీపీ బండారు శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఖాజామైనోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



అసంతృప్తి వ్యక్తంచేస్తున్న జెడ్పీటీసీ కొండా మణెమ్మ

విద్యార్థులకు త్రీఆర్ ద్వారా అవగాహన

తెలకపల్లి: విద్యార్థులకు త్రీఆర్ విధానం ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ మాడల్ లెసన్‌పై రాములు సుదీర్ఘంగా ఉపాధ్యాయులతో చర్చిం చారు. చదవడం,రాయడం, గణితం పూర్తి స్థాయిలో నేర్పించాలని, అలా రాని వారికి ప్రత్యేక గ్రూపులుగా విభజించి శిక్షణనివ్వాలన్నారు. సులభ పద్ధతిలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సీపీఎస్ హెచ్‌ఎం సి.వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

తిమ్మాజిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని ఏపీజీవీబీ పోతిరెడ్డిపల్లి, ఏపీజీవీబీ ఆవంచ, ఎస్బీఐ బిజినేపల్లి శాఖల అధికారుల సమక్షంలో ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ లకు 70మంది హాజరయ్యారు. వీరినుంచి 19 మందిని రుణాలకు ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ రామ్మూర్తి తెలిపారు.

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్థాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రీకుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్థాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40



- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు $4\times4=16$. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు $2\times6=12$ వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $1\times7=7$. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. $\frac{1}{2}\times10=5$.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షల్లో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

M

1 . man mayThe BankingdOmbudsible to issue CP.
reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set uWho7among the follow
the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing caWho8among the follo
issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only


4 . d balanceAs per the latest audite
sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensation for GST?
exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per the existing
Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 wCurrency note of Rs.
have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms aWhich of the following
used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these



9 . N CARD the fourth letter in PAN per is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion
CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

16 f the US Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

17 orporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Sakshar
c) Swadhan d) Shakthi
e) Pradhan


18 rdinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) a
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft	b	p	b	i	h	t	h	b	b
hike	r	g	r	k	w	n	i	w	r
kiwi	e	l	a	z	m	f	k	j	a
branch	h	o	n	a	v	o	e	o	f
sweater	c	g	c	p	b	n	u	p	t
teacher	a	v	h	j	g	q	z	t	u
lolipop	e	c	n	z	t	i	w	i	k
log	t	r	e	t	a	e	w	s	t
	i	l	o	l	i	p	o	p	j



పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



తెలుసా!




డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి








అచ్చంపేట: శోభాయాత్రలో చిన్నారుల నృత్యం

విఘ్నేశా.. వీడ్కోలు

కందనూలు / అచ్చంపేట: గణపతి బప్పా మోరియా.. వెళ్లి రావయ్య ఉండ్రాలయ్యా..నీ దీవెనలు మాకుండాలయ్యా.. అంటూ విఘ్నేశుడిని గంగమ్మ ఒడికి సాగనంపారు. డప్పుచప్పుళ్లు, యువకుల కేరింతల నడుమ నాగర్‌కర్నూల్, అచ్చంపేట పట్టణాల్లో ఘనంగా నిమజ్జనం చేశారు. ఆరురోజులపాటు విశేష పూజలందుకున్న గణనాథులను బుధవారం బ్యాండు మేళాలు, నృత్యాలు, కోలాటం, దాండియా తదితర సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గణేశుడి శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగత వేదికలు ఏర్పాటు చేసి వినాయకులకు ఘన స్వాగతం పలికారు. పలుచోట్ల ప్రసాదాల పంపిణీ చేశారు. గణేశ్ మహరాజ్‌కీ జై, శ్రీ గణేశా దేవా, గణపతి బొప్పా మోరియా, బైబై గణేశా నినాదాలతో జిల్లాలోని ఆయా ప్రాంతాలు మార్మోగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు గణనాథుల ఊరేగింపు జరిగింది. నిమజ్జనోత్సవాలు పురస్కరించుకొని మండప నిర్వాహకులు ఉట్టి కొట్టుట, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. శోభయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లంబోదరున్ని కనులారా వీక్షించి.. తరించారు. గంగమ్మ ఒడికి చేర్చి.. వెళ్లిరా పార్వతీ తనయా అంటూ వీడ్కోలు పలికారు. జిల్లాకేంద్రం గణనాథులను నాగసముద్రంలో నిమజ్జనం చేశారు.




నాగసముద్రంలో గంగమ్మకు పూజ చేస్తున్న ఏఎస్పీ అనసూయ


జిల్లాకేంద్రంలో మహిళల కోలాటం..


మట్టిగణపయ్యను నిమజ్జనం చేస్తున్న చిన్నారి

కేఎల్ఐ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

కల్వకుర్తి: మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను బుధవారం సాయంత్రం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. జడ్చర్ల–కల్వకుర్తి ప్రధాన రహదారిపై మిడ్జిల్ మండలం మున్ననూరు సమీపంలో రోడ్డువంతెన పనులను పరిశీలించి, ఇరిగేషన్ అధికారులతో ఆరా తీశారు. వరద జలాలు వచ్చేలోగా నీళ్లు తరలించేందుకు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనులను మరింత వేగవంతం చేయాలని, సిబ్బందిని పెంచుకుని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

'కంటి వెలుగు' కార్యక్రమం వాయిదా

కందనూలు: జిల్లాకేంద్రంలోని ఎస్‌జేఆర్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన 'కంటి వెలుగు' ఆపరేషన్ కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సుధాకర్ లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ఎప్పుడు నిర్వహించేది త్వరలో తేదీని ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

అఖిలపక్షం ధర్నాను విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటిన నిర్వహించనున్న అఖిలపక్షం ధర్నాను అన్ని సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ కొండా మణెమ్మ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 11గంటలకు గాంధీపార్క్ నుంచి ర్యాలీ ప్రారంభించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని తెలంగాణ జేఏసీ నేతలతో పాటు కాంగ్రెస్, బీజేపీ, వైఎస్ఆర్‌సీపీ, సీపీఎం, సీపీఐ, టీడీపీ నాయకులంతా పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సీఎం సమావేశానికి నివేదికలు సిద్ధం


నివేదికలను పరిశీలిస్తున్న కలెక్టర్, పాల్గొన్న అధికారులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న కలెక్టర్ల సమావేశానికి సంబంధించిన జిల్లా నివేదికను సిద్ధం చేసేందుకు బుధవారం కలెక్టర్ శ్రీధర్ తన చాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్య కార్యక్రమాలైన సమగ్ర భూ సర్వే, తెలంగాణ హరితహారం, వ్యవసాయం, మిషన్ భగీరథ, ఇతర కార్యక్రమాలపై అధికారులంతా కలెక్టర్‌కు నివేదికలు అందించారు. ప్రతి శాఖకు సంబంధించిన నివేదికలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులపై సూచనలు చేశారు. సమావేశంలో జేసీ సురేందర్‌కరణ్, డీఆర్వో మధుసూదన్‌నాయక్, సీపీఓ జగన్నాథం, డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్, డీఏఓ సింగారెడ్డి, డీఎఫ్ఓ జోజీ, డీఆర్‌డీఓ సుధాకర్, ఇతర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే విధివిధానాలను ప్రకటించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే విధి విధానాలను వెంటనే ప్రకటించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో ప్రజా సంఘాల, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని ఒకేసారి చెల్లించకుండా విడతల వారీగా చెల్లించి నేటికీ కొంతమంది రైతులకు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు చెల్లిస్తామన్న ఎక్స్‌గ్రేషియా ఇంకా ఇవ్వలేదని, రాష్ట్రంలో 2వేలమంది ఆత్మహత్యలు చేసుకుంటే ఏ ఒక్కరికీ పరిహారం రాలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున రైతులను ఆకర్షించేందుకు సరికొత్త పథకం రచిస్తున్నట్లు ప్రభుత్వం ఇచ్చే హామీలను బట్టి అర్థమవుతుందన్నారు. ఎకరాకు రూ.4వేలు ఉచితంగా ఇచ్చేందుకు సమగ్ర భూ సర్వే చేసేందుకు ఆదేశాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చెన్నదాసు, ఏఐటీయూసీ నేత స్వామి, వ్యకాస నేత లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ నేత రామకృష్ణ, ఏఐటీయూసీ నేత ఎర్ర మశన్న, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలి


మాట్లాడుతున్న డీఈఓ జనార్దన్‌రావు

అచ్చంపేట: ప్రభుత్వం పాఠశాలలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని డీఈఓ జనార్దన్‌రావు అన్నారు. బుధవారం అచ్చంపేట మండల రిసోర్స్ భవనంలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్తమ విద్యాబోధనతో మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. త్రీ ఆర్ కింద తెలుగు, ఇంగ్లిష్,గణితం సబ్జెక్టులపై ప్రతిరోజూ ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. ప్రత్యేక తరగతులు బోధించడం ద్వారా 60రోజుల్లో ఆయా సబ్జెక్టులలో విద్యార్థిలో మార్పు రావాలన్నారు. విద్యార్థి వ్యక్తిగత వికాసంపై దృష్టి పెట్టాలని, పదో తరగతి విద్యార్థులకు ఎప్పటికప్పుడు సబ్జెక్టుల వారీక పరిక్షించాలని, వెనుకబడిన వారికి ప్రత్యేక కార్యాచరణ పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ చందునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు.. పరుగు



లింగాలలో రోడ్డుపై పారుతున్న మురుగు

లింగాల: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో పాత లైబ్రరీ సమీపంలో మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయి సమస్యగా మారింది. వర్షపు, మురుగు రోడ్డుపై పారుతూ అసౌకర్యంగా మారింది. పంచాయతీ వారు స్పందించి కాల్వలో పూడిక తీయించి ఇబ్బందులు తొలగించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

ప్రభుత్వమే.. కానీ ప్రత్యేకం!

- లింగాల ఆస్పత్రిలో మెరుగుపడిన వైద్యసేవలు
- రోజురోజుకు పెరుగుతున్న ఓపీ సంఖ్య
- త్వరలోనే కు.ని. శస్త్రచికిత్సలు కూడా...



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

లింగాల: ఒకప్పుడు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలంటేనే వెనుకడుగు వేసే రోగులు నేడు అటువైపు పరుగులు తీస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నేడు అందుతున్న వైద్యసేవల పట్ల రోగులు సం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వైద్యుల కృషితో ఇక్కడి ఆస్పత్రిలో రోజురోజుకు వైద్య సేవలు మెరుగుపడుతున్నాయి. ఈ ఆస్పత్రి పరిధిలో నాలుగు సబ్‌సెంటర్లు ఉన్నాయి.

పెరిగిన బయటి రోగుల సంఖ్య

ఒకప్పుడు ఈ ఆస్పత్రికి రోజువారీ బయటి రోగుల సంఖ్య 60వరకు ఉండేది. నేడు ఆ సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం 150నుంచి 200వరకు బయటి రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని వైద్యాధికారులు శ్రీకాంత్, ప్రణీష తెలిపారు. అలాగే నెలకు 10కాన్పులు లక్ష్యం ఉండగా దాదాపుగా 20నుంచి 25 వరకు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. టైఫాయిడ్, మలేరియా, అతిసారా, టీబీ, హెచ్‌ఐవీ తదితర రోగాలకు పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. త్వరలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రారంభిస్తామని తెలిపారు.



ఆస్పత్రి ఆవరణలో రోగులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన కుర్చీలు

కలిసి వచ్చిన పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'కేసీఆర్' కిట్టు పథకం ప్రభుత్వ ఆస్పత్రుల మార్పునకు కారణమని చె ప్ప వచ్చు. అలాగే ఈ ఔషధి' కూడా కొ న సాగుతుంది. ఈ ఆసుపత్రి 'ఈ ఔషధి' వైద్యంలో జిల్లాలోనే 5వ స్థానంలో ఉంది.

సిబ్బంది కొరత

ప్రస్తుతం రెండు డాక్టర్ పోస్టులు, సూపర్‌వైజర్, హెచ్‌ఏ, ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను భర్తీ చేస్తే ఇక్కడి ఆస్పత్రి మరింత ఆదర్శంగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

న్యూస్ బాక్స్

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

అచ్చంపేట: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రఘుమారెడ్డి కోరారు. బుధవారం అచ్చంపేట స్కూల్ కాంప్లెక్స్ సమావేశంకు హాజరైన సీపీఎస్ ఉపాధ్యాయులు సెప్టెంబరు ఒకటిన సామూహిక సెలవులు ఇవ్వాలని కోరుతూ ఎంఈఓ చందునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరశర్మ, లోకేష్, సురేష్, మేరశేఖర్, లాలు, బీమయ్య, శ్రీను, కవిత, మమతాబాయి, గణేష్, జనార్దన్, సురేష్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మినీ ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం

మన్ననూర్: తాగునీటి సమస్యను అధిగమించడానికి గ్రామంలోని వివిధ కాలనీలలో మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులను సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు బుదవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, పుల్లయ్య, మల్లేష్, రవి, యాదగిరి, సాజన్ పాల్గొన్నారు.

వీరంరాజ్‌పల్లిలో..

బల్మూర్: మండలంలోని వీరంరాజ్‌పల్లిలో మిషన్ భగీరథ పథకం ద్వారా నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి జెడ్పీటీసీ ధర్మనాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు ఎల్లయ్య, మల్లేష్, టీఆర్‌ఎస్ నాయకులు చుక్కారెడ్డి, నాగయ్యగౌడ్, దన్‌రాజ్, భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రంగాపూర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

అచ్చంపేట: పట్టణంలోని 7, 12 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు నగరపంచాయతీ చైర్మన్ కె.తులసీరాంను కోరారు. బుధవారం చైర్మన్‌ను కలిసి తాగునీటి ఇబ్బందులను వివరించారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ నిధులతో నీటి సరఫరా

అచ్చంపేట: నగరపంచాయతీకి ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా వచ్చిన నిధుల నుంచి సగం వెచ్చించి ట్యాంకర్ల ద్వారా పట్టణానికి నీరు అందిస్తామని చైర్మన్ కె.తులసీరాం అన్నారు. బుధవారం అచ్చంపేట నగరపంచాయతీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను కౌన్సిలర్ లేవనెత్తగా చైర్మన్ మాట్లాడుతూ మూడేళ్లుగా ఈ ప్రాంతంలో వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, బోరుబావులో నీటి మట్టం తగ్గి సమస్య తలెత్తుతుందన్నారు. రెండేళ్ల నుంచి పట్టణానికి ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేస్తున్నామని తెలిపారు. మున్సిఫల్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఎల్‌ఆర్‌ఎస్ నిధులను ట్యాంకర్ల సరఫరాకు ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బంధం రాజు, కమిషనర్ సంబు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు డాక్టర్ విష్ణుమూర్తి, జి.శివ, బెల్లిబాల్‌రాజు, అంతటి శివ, తగురం శ్రీనివాసులు, మన్నప్రసాద్, పోరెడ్డి శైలజ, భీమారాణి, ఎస్.నిర్మల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ తులసీరాం

విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

అచ్చంపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంటు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్థం సైదులు అన్నారు. అచ్చంపేట ప్రగతి కళాశాలలో నూతన కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయఠిన మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జావేద్, శ్రీరాంసింగ్, నవీన్, రాంసింగ్, రవీందర్, మౌనిక, చిన్ని, మంజుల, సాయిబాబు, సేవ్యానాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైదులు

ఆరోగ్య రక్షణపై అవగాహన

మన్ననూర్: వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు (తల్లులు) ప్రతినిత్యం తీసుకుంటున్న ఆరోగ్య పరిరక్షణ, సహాయక చర్యలపై అటవీశాఖ వనమాలికా ప్రాంగణంలో ఆ సంస్థ నేషనల్ కో–ఆర్డినేటర్ సభ్యుల సమక్షంలో అవగాహన కల్పించారు. వివిధ గ్రామాలకు చెందిన గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలకు వేర్వేరుగా ఇష్టాగోష్టి సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో నేషనల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ హాన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వరల్డ్ విజన్ సంస్థ సభ్యులు

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించండి



లింగాల: మండలంలోని మాడాపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి. లింగాల–తెల్కపల్లి ప్రధాన రహదారికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న మాడాపూర్‌కు బస్సులు రాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. తెల్కపల్లి వెళ్లే బస్సును ఉదయం, సాయంత్రం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– ఎల్,కుర్మయ్య, మాడాపూర్

ఎస్సీ వాడలో కమ్యూనిటీ భవనం నిర్మించాలి



లింగాల: మండల కేంద్రంలో దళిత వాడలో కమ్యూనిటీ భవనం నిర్మించాలి. దళితులు సమావేశాలు, శుభ కార్యాలయాలు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి భవనం నిర్మించాలి.

– అరుణ్‌కుమార్, లింగాల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర

సాక్షి మన అచ్చంపేట

నాగర్‌కర్నూల్

గురువారం I ఆగస్టు I 31 I 2017





అచ్చంపేటలో

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

సత్యలక్ష్మి : అర్జున్‌రెడ్డి

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బల్మూర్: ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎడగడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని పోలిశెట్టిపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీపతిరావు అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గంలో 4540మంది బూత్ కమిటీల కార్యకర్తలను నియమించి 15 రోజుల్లో వారికి అచ్చంపేటలో ఏఐసీసీ, పీసీసీ స్థాయి నాయకులతో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆకారపు లక్ష్మయ్య, విష్ణుమూర్తి, గట్టు శేఖర్ రెడ్డి, నర్సింహరావు, సుధాకర్‌గౌడ్, ఖధీర్, వెంకటయ్య, బాలస్వామి, నిరంజన్‌గౌడ్, పోతుల రేణయ్య, పరమేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

చతుర్విధ ప్రక్రియపై అవగాహన

అమ్రాబాద్/లింగాల: ఆయా మండల కేంద్రాల్లో ఉపాధ్యాయులకు చతుర్విధ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు సాంస్కృతిక పోటీలు

పదర: స్థానిక ఎన్టీఆర్ కాలనీలో వినాయక మండపం వద్ద గురువారం మండలస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తగుళ్ల రమేష్ యాదవ్, అజయ్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 9703222787, 9966956622 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రేపు సీపీఎస్ ఉద్యోగుల ధర్నా

అమ్రాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన నాగర్‌కర్నూల్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు డీటీఎఫ్ నాయకులు పాండయ్య, తిరుపతయ్య, మోతీరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

పదర: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని శుక్రవారం హైదరాబాద్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సుబ్బదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.





అచ్చంపేట: టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం, బీజేపీ ఆధ్వర్యంలో..



లింగాలలో..

ఆశీస్సులిచ్చే.. అమ్మ ఒడికేగే..

- కనుల పండువలా వినాయక నిమజ్జనం
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

అచ్చంపేట: డప్పు చప్పుళ్లు.. నృత్యాల హోరు.. మంగళవాయిద్యాలు.. గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల జోరుతో అచ్చంపేట హోరెత్తింది. భక్తి పరవశంతో మునిగిపోయింది. శోభాయాత్ర సందర్భంగా బుధవారం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నా, పెద్ద నిమజ్జనాన్ని తిలకించేందుకు భక్తులు ప్రధాన రహదారికి తరలివచ్చారు. గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న వైనాన్ని కళ్లారా వీక్షించారు. సాయంత్రం నుంచి వినాయకులు కదలడంతో శోభాయాత్ర ప్రారంభమైంది. మిగతా అన్ని ప్రాంతాల్లో వినాయకులు వచ్చి చేరడంతో యాత్ర సందడిగా మారింది. అత్యధిక విగ్రహాలు సమీప చెరువులో నిమజ్జనానికి తరలి రావడంతో ఆ ప్రాంతమంతా భక్తజన సందోహమైంది. సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు ఇసుకేస్తే రాలనంత జనంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. చివరిరోజు కావడంతో భక్తులు బారులు దీరారు. నిమజ్జనానికి వెళుతున్న గణపయ్యలకు స్వాగతం పలికేందుకు టీఆర్‌ఎస్, బీజేపీ, వీహెచ్‌పీ, లొద్ది మల్లయ్య దేవస్థాన కమిటీ నేతాజీ యువజ సంఘం ఆధ్వర్యంలో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే లింగాల, అమ్రాబాద్ మండలాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.



అచ్చంపేట: కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల కోలాట ప్రదర్శన



అచ్చంపేట: వెంకటేశ్వర కాలనీలో ఉట్లు కొడుతున్న యువకులు

ఇంటర్వ్యూ

చెంచుల అభ్యున్నతికి కృషి

ఎస్.యాదగిరి, అధికారి, చెంచు సమాఖ్య

(అంశం: చెంచు సమాఖ్య)



లింగాల: మండలంలో చెంచుల అభ్యున్నతికి మండల చెంచు సమాఖ్య కృషి చేస్తుందని ఆ సమాఖ్య మండల అధికారి ఎస్.యాదగిరి అన్నారు. చెంచు సంఘాలు, నిధుల ఖర్చు వివరాలను బుధవారం 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న: ఎన్ని చెంచు మహిళా సంఘాలు ఉన్నాయి.?

జవాబు: గ్రామసంఘాలు 15, చిన్నసంఘాలు 51 ఉన్నాయి.

ప్రశ్న: మండలంలో ఎన్ని చెంచు కుటుంబాలు ఉన్నాయి.?

జవాబు: ఆయా పెంటలలో మొత్తం 685 చెంచు కుటుంబాలు ఉన్నాయి.

ప్రశ్న: రుణ సహాయం ఏ మేరకు అందజేశారు.?

జవాబు: సీఐఎఫ్ పథకంలో 23 పెంటలకు రూ.78.20లక్షలు అందజేశాం.

ప్రశ్న: రుణాలపై రికవరీ ఎలా ఉంది.?

జవాబు: ఇప్పటివరకు 70శాతం రికవరీ చేశాం.

ప్రశ్న: ఎస్టీ సబ్‌ప్లాన్ కింద లబ్ధిదారులకు ఎలాంటి సహాయం అందజేశారు.?

జవాబు: ఆరు గ్రామాల్లో 165మందికి మేకల కొనుగోళ్లకు రూ.81.50లక్షలు అందజేశాం. 1456 మేకల కొనుగోళ్లు చేశాం.

భవన నిర్మాణ పనుల పరిశీలన

లింగాల: స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ చీర్ల మంజుల పరిశీలించారు. నాణ్యత లేని ఇసుకను వాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెన్షన్ విద్రోహదినం వాల్‌పోస్టర్ విడుదల

బల్మూర్: మండల కేంద్రంలో బుధవారం సీపీఎస్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబ్‌రావు, డీటీ నాయక్, రామకృష్ణ, వెంకటప్ప, లక్ష్మీనారాయణ, గౌస్, చిన్నయ్య, బాల్‌నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

లింగాల/అమ్రాబాద్: ఉమ్మడి జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబర్చిన ఆయా మండలాల విద్యార్థులను బుధవారం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీపీ, బ్యాంక్ అధికారులు

లింగాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ పథకంలో లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల మంజుల మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలన్నారు. లింగాల ఎస్‌బీఐ, తుమ్మన్‌పేట గ్రామీణ వికాస బ్యాంక్, కార్పమాల పంజాబ్ నేషనల్ బ్యాంక్ పరిధిలో మొత్తం 17 యూనిట్లకు 215 మంది దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్, ఆయా బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల హక్కుల రక్షణపై అవగాహన

అమ్రాబాద్: మండలంలోని మాదవానిపల్లిలో బుధవారం ఎవీఎఫ్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల హక్కుల రక్షణపై ఎస్‌ఐ జహంగీర్‌యాదవ్ అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. పిల్లలతో ఎవరూ పని చేయించుకోకూడదన్నారు. సమావేశంలో వార్డు సభ్యులు నాసర్, అంజమ్మ, కిష్టయ్య, ఎంవీఎఫ్ ఆర్గనైజర్ ఆంజనేయులు, రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ జహంగీర్‌యాదవ్

రోడ్డు బాగుచేయించాలి



కొల్లాపూర్: పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్వాములలో అంత ర్గత రహదారులు అధ్వాన్నంగా మారాయి. చిన్నపాటి వర్షాలకు కూడా రహదారులు బురదమయంగా మారుతున్నాయి. అధికారు లు స్పందించి గ్రామంలో రహదారులను బాగుచేయించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

నడక యాతన

- ఇష్టారీతిన పైప్‌లైన్ల తవ్వకాలు
- రోడ్లను చదునుచేయకుండా వదిలేస్తున్న కాంట్రాక్టర్లు
- కాలనీల్లో ప్రజలు నడిచేందుకు తప్పని తిప్పలు



కోర్టు సమీపంలోని రోడ్డు దుస్థితి ఇది

కొల్లాపూర్: నగరపంచాయతీ అయిన కొల్లాపూర్‌లో రహదారులు నరకయాతనను తలపిస్తున్నాయి. అసలే అంతంతటి రోడ్లు, అందులో ఇప్పుడు పైప్‌లైన్ల ఏర్పాటు కోసం తవ్వకాలు... ఇంకే కాలనీల్లోని రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి. దరిద్రంగా తయారైన రోడ్లకు తోడు వర్షాలు కూడా కురుస్తుండడంతో జనం తిప్పలు చెప్పలేనివి కాకుండా ఉన్నాయి. చాలా కాలనీల్లో మోటార్‌సైకిల్‌ల్లు బురదలో ఇరుక్కుపోతుంటే తోసుకుంటూ పోవాల్సి వస్తోంది. ఇక పెద్ద వాహనాలు వస్తే అంతే సంగతులు.

వాటర్‌గ్రిడ్ పనుల్లో భాగంగా తవ్వకాలు..

కొల్లాపూర్ పట్టణంలో వరల్డ్‌బ్యాంక్ నిధులు రూ.40 కోట్ల వ్యయంతో తాగునీటి పనులు జరుగుతున్నాయి. పట్టణంలోని ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటుచేసేందుకు అన్నికాలనీల్లో నూతనంగా పైప్‌లైన్లు ఏర్పాటుచేస్తున్నారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కాలనీల వారీగా సబ్‌కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. పనులు చేస్తున్న సబ్‌కాంట్రాక్టర్లు కాలనీల్లో ఇష్టారీతిన తవ్వకాలు నిర్వహిస్తున్నారు. మొదటగా మట్టిరోడ్లు ఉన్న ఏరియాల్లో పైప్‌లైన్ల పనులు చేపట్టారు. ఒక వైపు తవ్వి ఆగుంతలు పూడ్చిన కొద్ది రోజుల తర్వాత మరోవైపు గుంతలు తవ్వితే బాగుండేది. అలా కాకుండా కాంట్రాక్టర్లు ఒకేసారి రోడ్డుకు రెండువైపులా గుంతలు తవ్వుతున్నారు. మట్టిని రోడ్డు మధ్యలో నింపేస్తున్నారు. పైప్‌లైన్ వేశాక నామమాత్రంగా పూడ్చేసి వెళ్తున్నారు. రోడ్డుపై ఉన్న మట్టిని చదునుచేయకుండా అలానే వదిలేస్తున్నారు. దీంతో అటువైపు ద్విచక్రవాహనాలు కూ డా వెళ్లలేనిపరిస్థితి నెలకొంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై వేసిన మట్టిలో నీళ్లు నిలిచి బురదమయంగా మారాయి. ఆ రోడ్లగుండా నడిచేందుకు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

పైప్‌లైన్ పనులు పూర్తయ్యాక రోడ్డును పంచాయతీ అధికారులు దగ్గరుండి చదును చేయించాలి. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. కానీ స్థానిక అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్లకు అధికార పార్టీ నాయకులు మద్దతు ఉండడంతో తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీల్లోని రోడ్లను బాగుచేయాలని వారు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవాలి



పట్టణంలో చాలా కాలనీల్లో సీసీ రోడ్లు లేవు. మట్టి రోడ్లలో ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు జరిపారు. ఆరోడ్లలో ఉండే ప్రజల అవస్థలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. అధికారులు వెంటనే ఆరోడ్లను బాగుచేసేందుకు చర్యలు చేపట్టాలి. – మేనుగొండ రాముయాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి

న్యూస్ బాక్స్

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ



చెక్కును పంపిణీ చేస్తున్న ఎంపీపీ, తదితరులు

కొల్లాపూర్‌రూరల్: పట్టణానికి చెందిన కొప్పునూరు ఎల్లయ్య అనే వ్యక్తి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. అతడికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.45వేల చెక్కును పంపిణీ చేశారు. ఆ చెక్కును ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు బాధితుడికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దీర్ఘకాలికమైన వ్యాధులతో బాధపడుతున్న బీద వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేషన్ కార్డుల పరిశీలన

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరంలో బుధవారం తహసీల్దార్ వెంకటరమణ రేషన్ కార్డులను పరిశీలించారు. వచ్చేనెల 18, 19న ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి కూడా రేషన్ కార్డులను పరిశీలిస్తున్నామన్నారు. బతుకమ్మ చీరలు పంచేందుకు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని గుర్తించాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో ఆయన మల్లేశ్వరంలో రేషన్ కార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హన్మంతు, వీఆర్‌ఓ సత్యనారాయణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెంట్లవెల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో సమస్యలు నెలకొనడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, మండల అధికారులు, విద్యాధికారులు వాటిని పరిశీలించి పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని, తరగతి గదులను బాగు చేయాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని అధికారులు పరిశీలించి తీర్చాలని తెలియజేశారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

కొల్లాపూర్: స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ఎంఈఓ శ్రీనివాసచారి విద్యార్థినులకు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మున్వర్‌సుల్తానాతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్రీఆర్ఎస్ అమలుపై సమావేశం

పాఠశాలల్లో త్రీఆర్ఎస్ అమలు అంశాలపై బుధవారం కొల్లాపూర్‌లోని గరల్స్ హైస్కూల్‌లో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేరీతిలో బోధన చేపట్టాలని సూచించారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న జామా మజీద్ కమిటీ సభ్యులు

కొల్లాపూర్‌రూరల్: ఇటీవల కొల్లాపూర్ పట్టణంలోని శివాలయంలో కొందరు గుర్తుతెలియని దుండగులు నవగ్రహాల విగ్రహాలను ధ్వంసం చేశారు. వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని జామా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ మొయిద్‌నవాజ్, సెక్రెటరీ ఎండీ రహీంపాష, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ.ఎక్బాల్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మసీద్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కొందరు పనిగట్టుకుని మత కల్లోలాలుసృష్టించేందుకే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని, వారిని గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు అస్నోద్దీన్, నజీర్, బాబా, అమన్, కరీం, షాలూ, సోఫీగోరీ, రఫీక్, ఖాజామైనోద్దీన్, ఇకర్, ఖలీం, రహీం, ఖాజాచావూస్ తదితరులు ఉన్నారు.

రైతులకు చెక్కుల పంపిణీ

కోడేరు: పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న తీగలపల్లి గ్రామ రైతులకు గత రెండురోజుల నుంచి భూ నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. భూములు నష్టపోయిన రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకాలతో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ కార్యాలయానికి వచ్చి నష్ట పరిహార చెక్కును తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం శనివారం వరకు జరుగుతుందని, బాధిత రైతులు తీసుకెళ్లాలని సూచించారు.

లోకల్ వాయిస్

ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి



కొల్లాపూర్: ఆలయాల్లో విగ్రహాల ధ్వంసాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి దేవాలయం, ప్రార్థనా మందిరాల వద్ద ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి. ఇలా చేయడంతో ఆధ్యాత్మిక కేంద్రాలపై దాడులు నివారించే వీలుంటుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– గోవింద్‌గౌడ్, రామాలయం భక్తబృంద కమిటీ సభ్యుడు

ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి



కొల్లాపూర్: మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారం మాదాసి, మాదారి కురువలు ఎస్సీలు. ఈ అంశాన్ని అధికారులు గుర్తించి మాకు న్యాయం చేయాలి.

– ఈదన్న మాదాసి, మాదారి కురువ సంఘం నాయకులు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు | 31 | 2017
మన కొల్లాపూర్
12

వెండితెర



కొల్లాపూర్‌లో

సత్యసాయి: అర్జున్‌రెడ్డి

వెంకటేశ్వర: జయ జానకి నాయక



ఘనంగా గణపతులకు పూజలు

కొల్లాపూర్: మండలంలోని గణపతి విగ్రహాల వద్ద బుధవారం ఘనంగా పూజలు సాగాయి. గణేష్ మంటపాల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటుచేశారు. పట్టణంలోని పాత బస్టాండ్, రజకవీధిలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలతో పాటు పలుచోట్ల సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి భక్తులకు అన్నదానాలు చేశారు. పలువురు నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

Zone Guide

మండల విశ్వబ్రాహ్మణ కమిటీ ఎన్నిక

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో బుధవారం విశ్వబ్రాహ్మణ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బైరోజు సుదర్శనాచారిని, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసాచారి, కార్యదర్శిగా సత్యనారాయణచారి, సహాయ కార్యదర్శిగా శివకుమారచారి, కోశాధికారిగా వెంకటేశ్వరచారి, కార్యవర్గ సభ్యుడు భాస్కరాచారి, చంద్రశేఖర్, నరేష్, రవికుమార్, సాయిభాస్కర్, ఈశ్వరాచారిను ఎన్నుకున్నారు.

ఘనంగా మల్లెలమ్మ ఉత్సవాలు



దేవతలకు మొక్కులు తీర్చుకుంటున్న గొల్ల కురువలు



దేవతల వద్ద ఆపిన మందలు

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని కుడికిళ్ల లో గొల్ల కురువలు మల్లెలమ్మ, పెద్దమ్మ, లింగమయ్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలో ఉన్న దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గొల్ల కురువ మహిళలు గ్రామం నుంచి గంప జాతర నిర్వహించా రు. గొల్ల కురువల గొర్రెల మందలను రెండు రోజుల నుంచి దేవతల సన్నిధిలోనే ఉంచి ఒక్కొక్క మందకు సంబంధించిన గొల్ల కురువలు మేకలు, గొర్రెలను బలిచ్చారు. ప్రతి ఏటా మఘ కార్తెలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కుడికిళ్లలో గొల్ల కురువలు ఘనంగా నిర్వహించారు. దేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని గొల్ల కురువల కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో గొల్ల కురువ నాయకులు నక్కనమోని ఊషన్న, బెటరి రాముడు, బోడ నాగులు, పర్వతాలు, మల్లేష్, శ్రీను, బాలపీర్, నర్సింహ్మ, రాముడు, భీముడు, గొల్ల కురువలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారి రాజశేఖర్, కోడేరు



కోడేరు: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డా.సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన 'సాక్షి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: సీజనల్ వ్యాధులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జ: వర్షాకాలం ఆరంభమవుతున్నందున మండలంలోని ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ద్వారా సీజనల్ వ్యాధులు ఎలా నివారించుకోవాలనే అంశంపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకున్నారా?

జ: డయేరియా వంటి వ్యధులు వ్యాపించకుండా ఇప్పటికే చర్యలు చేపట్టాం. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని సూచిస్తున్నాం.

ప్రశ్న: వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా?

జ: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశముందని మందులు తెప్పించాం. కుక్క, పాముకాటుకు కూడా మందులు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: మండలంలో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారా?

జ: చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నాం. తల్లిదండ్రులకు తమ పిల్లలకు టీకాలు వేయించుకోవాలని సూచనలు, సలహాలు ఇచ్చాం.

ప్రశ్న: దోమలు, ఈగల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు.

జ: గ్రామాల్లో దోమలు ఉన్న గ్రామాల్లో ఆయిల్ బాటిల్స్ వాడుతున్నాం. వాటి నివారణ కోసం తగు చర్యలు తీసుకుంటున్నాం. పరిసర ప్రాంతాలను ప్రజలు కూడా శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

కొల్లాపూర్‌రూరల్: పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో నవ నిర్మాణ వేదిక ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా నవ నిర్మాణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌గుప్త మా ట్లాడుతూ కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదవాలన్నారు. విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఎలాంటి భయాందోళనకు లోను కావద్దన్నారు. అనంతరం విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రచురించిన పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్, మహేందర్, అధ్యాపకులు కృష్ణమోహన్, మద్దిలేటి, కురుమయ్య, సందీప్‌తోపాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దీన్‌దయాల్ కార్యక్రమంలో దరఖాస్తుల సేకరణ

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని సింగోటం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీన్‌దయాల్ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులు బుధవారం ఇంటింటికి వెళ్లి బీద కుటుంబాలతో విద్యుత్ వెలుగుల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ దీన్‌దయాల్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని బీద వారికి రూ.125కే ఇళ్లకు సంబంధించిన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. అందులో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఒక ఇంటికి కరెంట్ వైర్‌తోపాటు ఎల్‌ఈడీ బల్బు, మీటర్‌ను కూడా అమర్చుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, విద్యుత్ సిబ్బంది చందునాయక్, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న యోగా తరగతులు

పెంట్లవెల్లి: స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో యోగా తరగతులు కొనసాగుతున్నాయి. యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని, రోగాలను దూరం చేసుకోవచ్చన్నారు. బీపీ, షుగర్, అల్సర్, కాళ్లనొప్పులు, ఇతర రోగాలను జయించవచ్చని, యోగా చిన్నా పెద్దా అని లేకుండా ప్రతిఒక్కరూ చేస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, సర్పంచ్ కోట్ల సురేందర్, డాక్టర్ జనార్దన్‌గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న ఉద్యోగులకు సెలవు ఇవ్వాలి



సామూహిక సెలవు పత్రాలు చూపిస్తున్న ఉపాధ్యాయులు

కొల్లాపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్య లో నిర్వహించ తలపెట్టిన సామూహిక దీక్షల్లో పాల్గొనే ందుకు వీలుగా ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు ఆ రోజు సెలవు ఇవ్వాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బృంగి కృష్ణప్రసాద్ కోరారు. బుధవారం ఆయన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఆయా సంస్థల్లోని ఉద్యోగులు సెప్టెంబర్ 1న సెలవు కోసం దరఖాస్తులు చేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ విలేకరులతో మాట్లాడారు. సీపీఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పింఛన్ విధానాన్ని మళ్లీ అమల్లోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల సామూహిక దీక్షకు ఉన్నతాధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ మండల అధ్యక్షుడు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ, కోశాధికారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు టీఎన్జీఓ మద్దతు

కొల్లాపూర్‌రూరల్: సెప్టెంబర్ 1న తెలంగాణ రాష్ట్ర అన్నిశాఖల ఉద్యోగ సంఘాల నాయకులు తలపెట్టిన సామూహిక సెలవులకు టీఎన్జీఓ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని టీఎన్జీఓ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు విలేకరులతో మాట్లాడారు. పాత పింఛన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవును ఉద్యోగులందరూ జయప్రదం చేసేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో టీఎన్జీఓ నాయకులు సత్యనారాయణయాదవ్, సత్యం, నసీరోద్దీన్, అరుణ్‌కుమార్, గణేష్, బాల్‌రాజు, శివశంకర్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

అదనపు బస్సు సర్వీసు వేయాలని ధర్నా

కోడేరు: వనపర్తి ఆర్టీసీ డిపో నుంచి రేమద్దుల వయా తుర్కదిన్నె మీదుగా కోడేరుకు అదనపు బస్సు సర్వీసు వేయాలని బుధవారం మండల పరిధిలోని తుర్కదిన్నెలో విద్యార్థులు ధర్నా నిర్వహిం చారు. అదనపు బస్సు సర్వీసుకోసం అనేకసార్లు వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని, కోడేరుకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయం గూరించి గతంలోనే వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రాలు ఇచ్చినా లాభం లేకపోవడంతో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఈ మేరకు డిపో మేనేజర్‌కు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో వారంరోజుల్లో పాఠశాల సమయానికి అదనపు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించుకున్నారు.



బస్సుకోసం ధర్నా చేస్తున్న విద్యార్థులు

హలో సాక్షి..
కల్వకుర్తి : 9440779792,
కల్వకుర్తి రూరల్ : 9440981915, 9032233947
ఊర్కొండ : 7036132223
వెల్దండ : 9963054732,
వంగూరు : 9705347073,



మన కల్వకుర్తి
సాక్షి
నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు | 31 | 2017

మురుగు తొలగించండి



కొత్రలో ఎస్సీ కాలనీలో మినీట్యాంకు వద్ద మురుగు

వెల్దండ: మండలంలోని కొత్ర గ్రామంలోని ఎస్సీ కాలనీలో మినీ ట్యాంకు వద్ద మురుగు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో దోమలు వృద్ధి చెంది రోగాలకు నిలయంగా మారుతుంది. మురుగు తొలగించేందుకు పంచాయతీ పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

ప్రశాంతంగా నిమజ్జనం

- వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు సూచన
- కల్వకుర్తి డీఎస్పీ రమాకాంత్‌రావు

వంగూరు: గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవాలని కల్వకుర్తి డీఎస్పీ రమాకాంత్‌రావు సూచించారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలో గణేష్ మండపాలను ఆయన పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిమజ్జనోత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామానికో ఒక పోలీస్‌ను ఏర్పాటు చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు పైరవీకారులతో సంబంధం లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావాలని కోరారు. సమావేశంలో వెల్దండ సీఐ గిరికుమార్, వంగూరు ఎస్ఐ వీరబాబులున్నారు.



మండపాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రమాకాంత్‌రావు

పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఐ జలందర్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్: వినాయక చవితి, బక్రీదు పర్వదినాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఐ జలందర్‌రెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతిసంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 2న నిమజ్జనానికి కన్నయ్యకుంట, ఎర్రకుంటలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. చిన్న విగ్రహాలను మాత్రమే నిమజ్జనానికి తీసుకరావాలని, భారీ విగ్రహాలను నీళ్లు ఉన్న ప్రాంతానికే తీసుకెళ్లాలన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు.

డ్రెయినేజీ పనులు నాణ్యతగా చేపట్టాలి



డ్రెయినేజీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

వెల్దండ: డ్రెయినేజీ పనులు నాణ్యతగా చేపట్టాలని సర్పంచ్ లక్ష్మి కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ మంజూరు చేసిన రూ.లక్షతో ఈ పనులు ప్రారంభించామన్నారు. ప్రతివార్డులో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లలిత తంబాలు, జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యతతో మెలగాలి

కల్వకుర్తి రూరల్: విద్యుత్ కార్మికులంతా ఐక్యతతో మెలగాలని, 1104 యూనియన్‌కు అండగా నిలవాలని డివిజన్ అధ్యక్షుడు రాజేందర్‌కుమార్ కోరారు. విద్యుత్ సంస్థలో కార్మిక గుర్తింపు సంఘం కోసం జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం కల్వకుర్తిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, నిరంజన్ యాదవ్, రవీందర్‌రెడ్డి, యాదయ్య, రాజు, తిరుపతయ్య, పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారథి : అర్జున్‌రెడ్డి
అశోక : వీఐపీ-2
నేషనల్ : జయ జానకి నాయక

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తికి చెందిన అనకాపల్లి సహస్ర కుటుంబానికి రూ.10లక్షల ఆర్థికసాయం చేయడంతో పాటు పాలిటెక్నిక్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీఓకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సహస్ర చదువుతో పాటు భరతనాట్యంలో జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిందన్నారు. సంగారెడ్డి ప్రాంతంలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుందన్నారు. కళాశాల పరిసరాలు, యాజమాన్యం వేధింపులు, స్నేహితుల ర్యాగింగ్‌తో విరక్తి చెంది ఈ నెల 28న హాస్టల్ గదిలోనే ఆత్మహత్య చేసుకుందన్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆచారి, రమేష్‌చారి, గంగాధర్, యాదగిరాచారి, శ్రీరాములు, వేణుగోపాలచారి, ఎం.యాదగిరిచారి, నరహరి, బ్రహ్మచారి, శ్రీకాంత్, భిక్షపతి, జి.శ్రీకాంత్, అశోక్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీనివాసులు, బ్రహ్మాచారి పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొబ్బరికాయల టెండర్ రద్దు

ఊర్కొండ: ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో కొబ్బరికాయల టెండరును రద్దు చేశారు. టెండరుదారుడు కొబ్బరికాయలు విక్రయించడం లేదు. దాంతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో టెండరును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ఆలయ ఏఓ రామశర్మ, సర్పంచ్ బూర్గుల రాములు, ఎంపీటీసీ రాణిరమేష్‌నాయక్ పాల్గొన్నారు.

Zone Guide

సీపీఎస్ ఉద్యమానికి మద్దతు

కల్వకుర్తి రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధానం రద్దు కోసం జరుగుతున్న ఉద్యమాలకు సామూహిక సెలవులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని పీఆర్టీయూ టీఎస్ నాయకులు జంగయ్య, మర్యాద కృష్ణారెడ్డి, తుమ్మ సురేందర్, జంపుల శ్రీనివాసులు, ఉదయభాస్కరు, కే.మల్లేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎస్ ఉద్యోగులు వచ్చే నెల ఒకటో తేదీన చేపడుతున్న సామూహిక సెలవులు, ఉద్యమాలకు అండగా ఉందామన్నారు.

వెల్దండ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాం డ్ చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మద్దతు ఇస్తున్నామని టీఎస్ పీఆర్‌టీయూ నాయకులు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవుకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

ఊర్కొండ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గుజ్జరి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, నర్సింహస్వామి, దేవేందర్‌రావు, దత్తప్రసాద్, వెంకటాచారి, వాసుదేవ్, లలిత, కవిత, మంజుల, మాధవి, ఇంద్ర, రేశ్మ, తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎంపీటీసీ ఎడ్మ సత్యం



పాతబజారులో పూజలందుకుంటున్న గణపయ్య



మార్చాలలో పూజలు నిర్వహిస్తున్న బాలాజీసింగ్

విఘ్నాలు తొలగించయ్యా!

- గణనాథుడికి ప్రత్యేక పూజలు
- మండపాల వద్ద భక్తుల సందడి
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కల్వకుర్తి రూరల్: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా వెలిసిన గణపయ్య భక్తుల పూజలు అందుకుంటున్నారు. గత ఆరు రోజులుగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఏకదంతుడికి భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని శక్తివీర్ హనుమాన్ విగ్రహం వద్ద బుధవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్ విజయ్, టీఆర్ఎస్ నాయకులు చింతల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మార్చాలలో టీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ బాలాజీసింగ్, కార్మిక నాయకులు సూర్యప్రకాష్‌రావు, పట్టణంలోని శివసేన గణపతి వద్ద మాజీ ఎంపీటీసీ ఎడ్మ సత్యం గణేష్ పూజల్లో పాల్గొన్నారు. ప్రతినిత్యం వినాయకమండపాల వద్ద రాత్రి వేళల్లో భజనలు చేస్తున్నారు. మహిళలు దాండియా నృత్యాలతో అలరిస్తున్నారు. కోలాహలంగా నవరాత్రోత్సవాలు కల్వకుర్తికి కొత్త శోభను తీసుకొచ్చాయి.

గౌరీపుత్ర భక్త బృందం ఆధ్వర్యంలో..

ఊర్కొండ: మండల కేంద్రంలోని గౌరీపుత్ర భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి బుధవారం తహసీల్దార్ రాంరెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నిమజ్జనానికి ముందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్త బృందం సభ్యులు పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, యువజన సంఘం సభ్యులు ప్రసాద్, నరేష్, భక్త బృందం కమిటీ సభ్యులు జగదీశ్, అశోక్, హరీష్, కిరణ్, సంతోష్, శ్రీనివాసులుగుప్త, తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూ



అర్హులకు అందజేస్తాం

సైదులు, తహసీల్దార్, వెల్దండ

(అంశం : మహిళలకు చీరల పంపిణీ)



వెల్దండ: దసరాను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలను అర్హులను గుర్తించి అందజేస్తామని తహసీల్దార్ సైదులు తెలిపారు. బుధవారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని తెల్లరేషన్ కార్డులున్నాయి.?

జవాబు: మండలంలో 11512మంది తెల్లకార్డు లబ్ధిదారులు ఉన్నారు.

ప్రశ్న: చీరల పంపిణీకి ఎంత మందిని గుర్తించారు.?

జవాబు: మొత్తం 12529మంది లబ్ధిదారులను గుర్తించాం. ఇంటింటా సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తాం.

ప్రశ్న: చీరల పంపిణీకి కమిటీలను ఎంపిక చేశారా.?

జవాబు: గ్రామస్థాయిలో కమిటీలను ఎంపిక చేసి లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేస్తాం. వీఆర్ఓ, కార్యదర్శి, చదువుకున్న వీఆర్ఏ, రేషన్‌డీలర్, గ్రామ మహిళ సంఘం అధ్యక్షులతో కమిటీని వేస్తాం.

ప్రశ్న: చీరలను ఎప్పుడు పంపిణీ చేస్తారు.?

జవాబు: ప్రభుత్వ అదేశాల మేరకు సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో చీరలను పంపిణీ చేస్తాం.

జిల్లాస్థాయి క్రీడల్లో జేపీనగర్ విద్యార్థుల ప్రతిభ

కల్వకుర్తి రూరల్: జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి క్రీడోత్సవాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ ప్రసన్నచారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14 విభాగంలో 800మీటర్ల పరుగుపందెంలో తరుణ్ ప్రథమస్థానం, అండర్-17లో వంద మీటర్ల పరుగులో రాజు ప్రథమస్థానం, 800మీటర్లల్లో సురేందర్ ప్రథమస్థానం, కిరణ్‌కుమార్ కళాశాల విభాగంలో ద్వితీయస్థానం సాధించారని చెప్పారు. కిరణ్‌కుమార్ షాట్‌పుట్‌లో రెండో బహుమతి, ఆంజనేయులు మూడో బహుమతి సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్, పీడీ ఆదిబాబు, పీఈటీ ప్రదీప్ అభినందించారు.

వీఓఏల మండల కమిటీ ఎన్నిక

వంగూరు: వీఓఏల మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఓఏల జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుకుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రామస్వామి, కోశాధికారిగా జంగయ్య, సహాయ కార్యదర్శులుగా జ్యోతి, సువర్ణ, మరో 10మందిని సభ్యులను ఎన్నుకున్నారు.

ముదిరాజ్ మహాసభ పుస్తకావిష్కరణ

వెల్దండ: మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ మహాసభ కార్యాచరణ ప్రణాళిక పుస్తకాన్ని ముదిరాజ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన కమిటీలను ఎన్నుకుని ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేయాలనాన్నరు. సమావేశాలు నిర్వహించి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లాస్థాయిలో నెలకు ఒకసారి సమీక్ష నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య, మండల అధ్యక్షుడు వెంకటేష్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, నాయకులు శ్రీను, రమేష్, శేఖర్, గణేష్, రామకృష్ణ, శ్రీనివాసులు, బంగారు, కృష్ణయ్య పాల్గొన్నారు.



ముదిరాజ్ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పాడి పశువులకు బీమా సౌకర్యం కల్పించాలి

కల్వకుర్తి రూరల్: పాడి పశువులకు బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మార్చాలకు చెందిన పాడి రైతులు కోరారు. బుధవారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు, తహసీల్దార్ మంజులకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడిపశువులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బీమా సౌకర్యం కల్పించాయని, ఈ విషయమై పశుసంవర్ధక శాఖ ఏడీని సంప్రదించగా ప్రస్తుతం బడ్జెట్ లేదని చెబుతున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతులు రాఘవేందర్, బందిగయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీను, రవీందర్, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణ, వార్డు సభ్యులు నరేష్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.